జన రాజకీయం కోసం ...

₹ 10/-

# లోక్‌సత్తా టైమ్స్

సంపుటి- 7 సంచిక - 11 పక్షపత్రిక జూన్ 1-15, 2016






పాఠశాల నూతన విద్యాసంవత్సరం

## ఎన్నికల తీర్పుల్ని సీరియస్‌గా తీసుకుంటున్నామా?



## స్టూడెంట్ జేపీ గురించి జనానికి ఉపాధ్యాయుడి లేఖ


LOKSATTA PARTY
ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలు జిల్లా పరిషత్ ఆధ్వర్యం లో నడిచేవి .
అధ్యాపక నియామకాలు జిల్లా స్థాయిలోనే జరిగేవి .దీనివలన వీటి
నిర్వహణలో ప్రజలకు భాగస్వామ్యం ఉండేది .అభివృద్ధిచెందిన
దేశాల్లో నేటికి ఇదే విధానం వుంది. ఇప్పుడు మళ్లీ ఇదే
విధానం రావాలి .

జన రాజకీయం కోసం...

# లోక్‌సత్తా టైమ్స్

పక్షపత్రిక జూన్ 1-15, 2016

సంపుటి - 7 సంచిక - 11

## లోపలి పేజీల్లో...

సర్కారీ స్కూలు భవనాలకన్నా .................... 5

బలహీన విద్యాసౌధమే సమస్యలకు మూలం.... 7

జేపీ నా విద్యార్థిగా గర్వపడతాను................. 10

మన విద్యాలయాలు నిరుద్యోగుల కార్ఖానాలు.. 13

అమెరికాలో ప్రాథమిక విద్య - ప్రభుత్వ ........... 15

పాత జెండాలే తప్ప ఎజెండా లేని ఎన్నికలు..... 18

దిద్దుబాటుకు సిద్ధపడతారా?...................... 21

ఓట్ల వేటలో విసిరే వల ఉచితం.................... 24

LOKSATTA 2.0–ELECTION HOLIDAY..... 27

నాసిరకంగా వైద్యవిద్య.............................. 31

ఆప్ అడ్వర్జయిజ్‌మెంట్ల ఖర్చు రోజుకు ............ 32

విభజన సాకు ఇంకెన్నాళ్ళు ?....................... 33

ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందే.......................... 34

సంపాదక వర్గం

డా॥ జయప్రకాష్ నారాయణ్
ప్రధాన సంపాదకులు

సంపాదక వర్గం

బండారు రామ్మోహన్‌రావు
డా॥ ఆలూరి విజయలక్ష్మి
కె.వి. కుటుంబరావు

బుక్ & కవర్ డిజైన్ : సునీత ఆరిమిల్లి

# ఎన్నికల తీర్పుల్ని దీర్ఘకాలం పట్టించుకోవాలి



తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై దేశమంతా కనిపించిన ఉత్కంఠ ప్రజాస్వామ్య భారత్‌కు మంచి సంకేతం. అయితే అది ఓట్ల లెక్కింపు రోజుకే పరిమితమవటం వల్ల ఫలితం ఉండదు. ఎన్నికల తర్వాత ఏం జరుగుతోందో, నేతలు ఏం చేస్తున్నారో కూడా మనం పట్టించుకోవాలి. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలతో సంబంధంలేని అంశాలు, హామీలతోనే ఈ 5 అసెంబ్లీల ఎన్నికలూ జరిగాయి. ఏ పార్టీ గెలిచినా మహిళల భద్రత, నాణ్యమైన విద్య, ఆరోగ్యం, లంచాలు లేని ప్రభుత్వ సేవలు, డ్రైనేజీ వంటి రోజువారీ స్థానిక వ్యవహారాలు, ఉద్యోగాలు వంటి అసలైన ప్రజాప్రయోజనాలు ఓడిపోయాయి. నిజానికి, ప్రభుత్వాలు మొట్టమొదట చేయాల్సిన పనులివి. ఇవి చేయటం చేతగాక ఉచితాలు, కులాలు, మతాలు వంటి వాటితో ప్రజల్ని మోసం చేస్తూ ఎప్పటికీ పేదరికం, వివక్ష నుంచి బైటపడకుండా చేస్తున్నారు. రాజకీయాలను ఎటువంటి లక్ష్యమూ లేని అధికార క్రీడగా మార్చేశారు. తాజా ఎన్నికలు కూడా ఇదే వంచనతో సాగాయి. ఎన్నికల తీర్పుల్ని వన్డే ఈవెంట్లలా భావించకుండా దీర్ఘకాలం పట్టించుకుంటేనే ఈ ఎన్నికైన ప్రభుత్వాలను నిర్మాణాత్మక ఎజెండా వైపు మళ్లించి కొంత నష్టంతోనైనా ఘోరవైఫల్యాన్ని సరిదిద్దుకోగలం. జరగబోయే ఎన్నికలకైనా సరైన ఎజెండాను పార్టీలకు నిర్దేశించేస్థాయికి ఎదగగలం. రాజకీయాలన్నీ రాష్ట్రాల చుట్టూనే తిరుగుతున్నాయని మళ్లీమళ్లీ రుజువవుతున్నందున.. నాణ్యమైన విద్య, ఆరోగ్యం వంటి మన వాస్తవ ఆకాంక్షల్ని నెరవేర్చుకోవటానికి రాష్ట్రాలకు స్వయంప్రతిపత్తి ఉండాలి. ప్రజాప్రయోజనాల కోసం ప్రయోగాలు చేసేందుకు, వినూత్న ప్రయత్నాలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు స్వేచ్ఛ ఉండాలి. దేశ సమగ్రత పరిధిలో రాజకీయ వ్యవస్థను, పాలనా యంత్రాంగాన్ని పునర్నిర్మించుకునేందుకు రాష్ట్రాలకు వెసులుబాటు ఉండాలి. స్థానికంగా అధికారాలను వికేంద్రీకరిస్తే.. ఉన్న డబ్బుతో ఉచితాల్ని పంచుకోవాలో, ఇంకోటి చేయాలో ప్రజలకు బాగా అర్థమవుతుంది. ఈ బలమైన ఫెడరల్ సంస్కృతితో అత్యుత్తమ ఫలితాలు వస్తాయి. దేశమంతటికీ ఒకే మూస పద్ధతి వల్ల అంతా ప్రశాంతంగా ఉందని అనిపించొచ్చుగానీ అది దేశాన్ని వెనక్కి నెడుతోంది. జాతీయ స్థాయిలో పెద్ద ఉపద్రవాలు, గందరగోళాలు సృష్టించకుండానే కొత్త పద్ధతుల్ని నిర్మించటమే ఫెడరలిజానికున్న గొప్పతనం. "లక్ష్యం లేని అధికారానికి ఎన్నికలు ఇక ఎంతమాత్రం మార్గం కాకూడదు, ఎన్నికల తర్వాత ఏం జరుగుతుంది అన్నదే ఎన్నికలకు గీటురాయి కావాలి, ఎన్నికల ఫలితాలు దీర్ఘకాల ప్రభావం చూపాలి" అని మనలో ఎక్కువమంది సంకల్పిస్తేనే ఈ మార్పు సాధ్యమవుతుంది. మనం ప్రత్యక్ష రాజకీయాల్లో చేరనక్కర్లా, కానీ మన చుట్టూ ఉన్న రాజకీయాల్ని వాస్తవాలతో పట్టించుకుంటే చాలు.. చాలా మార్పు తెచ్చుకోగలం. కేరళలో బీజేపీ అభ్యర్థిగా గెలిచిన రాజగోపాల్‌ను చూడండి. బీజేపీ గెలుస్తుందా, ఓడుతుందా అని చూడకుండా, అరశాతం, రెండు శాతం ఓట్లు వచ్చినా ఆ పార్టీ జెండా పట్టుకునే ఏళ్ల తరబడి కొనసాగాడాయన. పార్టీ ఏదైనా కావచ్చు, హేతుబద్ధ విధానాలు, అందరికీ ఎదిగే అవకాశాలున్న మంచి రాజకీయం కోసం ప్రజల నుంచి అలా సమర్థులు, నిజాయతీపరులు ముందుకు రాకపోతే ఈదేశంలో రాజకీయాన్ని బాగుచేయటం సాధ్యం కాదు. స్వతంత్ర పోరాటకాలంలో అలా అనేకమంది అత్యుత్తములు రాజకీయాలలోకి వచ్చారు కాబట్టే ఈదేశం గొప్ప నాయకత్వంతో స్వతంత్రదేశంగా ఏర్పడింది. ఎన్ని కులాలు, మతాలు, భాషలు, ప్రాంతాలు ఉన్నా ఒక పటిష్ట దేశంగా గుర్తింపుపొందింది. ఈవేళ అలాంటి నాయకత్వం కరువవటం రాజకీయాలకు, తద్వారా ప్రజాస్వామ్యానికి, దేశ సుస్థిరాభివృద్ధికి పెద్దలోటు. 90 ఏళ్లుపైబడిన కరుణానిధి, తరుణ్ గొగోయ్, అచ్యుతానందన్ వంటి వారు, ఆ తర్వాత వీరిలో అనేకమంది కుటుంబసభ్యులు తప్ప ఇంత దేశంలో యువనాయకులు లేరా? ఎన్నికల ఫలితాల తర్వాత కూడా పార్టీల గురించి చేస్తున్న పోటాపోటీ విశ్లేషణల్లో కొంతమేరయినా.. ప్రజలకు ఏంకావాలి, ప్రభుత్వాలు ఏం చేయాలి, పెరిగిపోతున్న పార్టీ, ఉద్యోగస్వామ్యాల స్థానంలో ప్రజాస్వామ్యాన్ని సుస్థిరం చేయటానికి ఎలాంటి సంస్కరణలు రావాలి అనే అంశాలకు స్థానం లేకపోవటం దురదృష్టకరం. ఈ అంశాలు లేకుంటే పాకిస్తాన్, ఆఫ్గనిస్తాన్ వంటి దేశాలతో పోల్చుకుని శాంతియుతంగా అధికార కొనసాగింపు లేదా మార్పిడి జరుగుతోంది అనుకోవటం తప్ప జనం జీవితాలు ఏం మారతాయి? సరైన ఎజెండా, పాలనలో ప్రజల భాగస్వామ్యం పెరగటం, యువత నుంచి సమర్థ నాయకత్వం రావటం ఈదేశానికి ఇప్పుడు కావలసిన అసలైన అంశాలన్నదే ఈ ఎన్నికల తీర్పు సారాంశం.




వాళ్ల కాలనీలో నీళ్లు, కరెంటు, డ్రైనేజీల సమస్యల మీద కూడా కాల్ చేసి అవసరాలు తీర్చమంటున్నాడు సార్.

# కార్టూన్ కార్నర్

## రచనలు పంపండి

'లోక్‌సత్తా టైమ్స్' పత్రికలో ప్రచురణ కోసం వ్యాసాలు, గేయాలు, కార్టూన్‌లు, ఉత్తరాలు ఈ కింది చిరునామాకు పంపండి.

**ఎడిటర్, లోక్‌సత్తా టైమ్స్,**
తులిప్స్ అపార్ట్‌మెంట్స్
6-3-655, ఫ్లాట్ నెం. 407
సివిల్ సప్లయిస్ ఆఫీస్ వెనుక
సోమాజిగూడ, హైదరాబాద్ – 500 082

**ఫోన్ : 040-23310288**
**ఫోన్ / ఫ్యాక్స్ : 040-23311816**

accountsdept@loksatta.org
loksattatimeslsp@gmail.com

## చందా వివరాలు

జన రాజకీయ వాణి 'లోక్‌సత్తా టైమ్స్' పత్రిక చందాదారులుగా చేరండి... చేర్పించండి. సంప్రదించవలసిన ఫోన్ నం: **040-23311816**

విడి ప్రతి : రు. 10 ,
ఏడాది చందా : రు. 200
మూడేళ్ళ చందా : రు. 500

చందా రుసుమును "లోక్‌సత్తా టైమ్స్" ఎకౌంట్ నం: 62007167836 ఎస్.బి.హెచ్., పంజాగుట్ట బ్రాంచ్, హైదరాబాద్ పేరిట ఆన్‌లైన్ క్రెడిట్ చేసి వివరాలను ఇ-మెయిల్ చెయ్యవచ్చు.

## లోక్‌సత్తా ప్రకటన రేట్లు

| | బ్లాక్ & వైట్, | మల్టీకలర్ |
|---|---|---|
| సగం పేజీ | ₹ 2,500 | |
| పూర్తి పేజీ | ₹ 5,000 | ₹ 10,000 |
| సెంటర్ స్ప్రెడ్ | ₹ 10,000 | ₹ 20,000 |
| బ్యాక్‌పేజి | - | ₹ 20,000 |
| ఫ్రంట్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |
| బ్యాక్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |

♦ ప్రకటన రుసుము Loksatta Times పేరిట హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా చెక్/డిడి రూపంలో పంపగలరు.

# సర్కారీ స్కూలు భవనాలకన్నా 'అందరికీ మంచి ప్రమాణాల చదువు' లక్ష్యం కావాలిప్పుడు



విద్యార్థులకు, దేశాభివృద్ధికి అవసరమైన కొత్తదనం లేకుండానే పాఠశాల నూతన విద్యాసంవత్సరం మొదలవుతోంది. నిజమైన మార్పునకు పునాది నాణ్యమైన పాఠశాల చదువులోనే ఉందని ప్రపంచ దేశాల అనుభవాలు రుజువుచేస్తున్నా, తెలుగు రాష్ట్రాల్లో, దేశంలో ఈ ఏడాది కూడా పాఠశాల విద్యను గురించిన చర్చంతా విద్యార్థుల నమోదు, స్కూలు భవనాలు చుట్టూనే జరుగుతోంది. ఓటు వేసేటప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించి ఆ తర్వాత ప్రతిదానికీ కోర్టు తలుపులు తట్టటం, ఎన్నికైన ప్రభుత్వాల అధికారాలను లాగేసుకుంటూ న్యాయస్థానాలు ఆదేశాలు జారీ చేయటం ఆందోళనకర సంస్కృతిగా మారుతున్న నేపథ్యంలో.. తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల మూసివేతపై సుప్రీంకోర్టు కూడా ఇదే స్థాయి ఆలోచనకు పరిమితంకావటం ఆశ్చర్యకరం.

ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్కూళ్ల తనిఖీకి కోర్టు ఆదేశించింది. నిజానికి ఆంధ్రప్రదేశ్‌లో, దేశవ్యాప్తంగా చాలాచోట్ల కూడా చదువు ఇట్లాగే ఉంది, విద్యార్థుల కొరతతో స్కూళ్లు అట్లాగే మూతపడుతున్నాయి. అందుకే పిటిషన్ తెలంగాణకు సంబంధించినదే అయినా సమస్య రాష్ట్రాల ఎల్లలు దాటినది, ఎంతో లోతైనది అని గుర్తించకుండా కేవలం ప్రభుత్వ పాఠశాలల మూసివేత గురించే అత్యున్నత న్యాయస్థానం ఆలోచించటం విచారకరం. విద్యాహక్కు చట్టంలాంటివి ఉన్నా, లేకపోయినా మంచి చదువు, నాణ్యమైన ఆరోగ్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టచేస్తూ, పేదరిక నిర్మూలనకు, వివక్ష తొలగింపునకు నాణ్యమైన విద్య, ఆరోగ్యం అందిస్తున్నారా? అని సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలు కూడా చాలా అరుదు. ఇప్పుడు తెలంగాణలో ప్రభుత్వ స్కూళ్ల మూసివేతపై కూడా ఈ ప్రశ్న లేవనెత్తే దిశగా గౌరవ న్యాయస్థానం ఆలోచిస్తున్నట్టు కనిపించదు.

ఒకవేళ అటువంటి స్పష్టత ఉంటే వారికి ప్రథమ్ సంస్థ గత పదేళ్లుగా వెలువరిస్తున్న 'అసర్' సర్వేల్లో సమస్యను కూలంకషంగా అర్థం చేసుకోవటానికి కావలసినంత సమాచారం వారికి దొరికేది. విద్య ప్రభుత్వ బాధ్యత కాబట్టి ప్రభుత్వ స్కూళ్లు మూసివేయకూడదు అనే సాంకేతికాంశానికి పరిమితం కాకుండా ప్రభుత్వ, ప్రయివేటు స్కూళ్లలో కూడా సరైన విద్య అందటం లేదు, కాబట్టి స్కూలు బిల్డింగుల మూసివేత కంటే అసలు విద్యావ్యవస్థను బాగుచేస్తారా, లేదా? అని స్పష్టంగా సతాయించివుండేది.

ప్రభుత్వ స్కూళ్ల నిర్వహణ, బోధనా ప్రమాణాలు, పర్యవేక్షణ అధ్వాన్నంగా ఉండటం వల్ల మెరుగైన చదువు చెబుతారేమోనన్న ఆలోచనతో తల్లిదండ్రులు ప్రయివేటు స్కూళ్లకు అప్పులు చేసి మరీ పిల్లల్ని పంపుతున్నారు తప్ప అక్కడ కూడా చదువు పెద్ద గొప్పగా ఏమీ లేదని అసర్ సర్వే వరసగా ఏటా చెబుతూ వస్తోంది. తర్కం, సృజనాత్మకత సంగతి అలా వుంచి, ఒక పేరా గ్రాఫ్‌ని చదవటం, చిన్న గుణకారం, భాగాహారం చేయటం వంటివి కూడా విద్యార్థులు చేయలేకపోతున్నారు.

తెలంగాణ సహా యావత్ గ్రామీణ భారతంలో బడి చదువు స్థితిగతులపై 'అసర్' విడుదల చేసిన తాజా సర్వేల్లోని వివరాల ప్రకారం, ఎన్‌రోల్‌మెంట్ కాగితాల్లో నూరుశాతం దాకా కనిపిస్తున్నా, విద్యాప్రమాణాలు అధ్వాన్నంగా ఉన్నాయి. 2010లో ప్రభుత్వ పాఠశాలల్లో 3వ తరగతి చదువుతున్న విద్యార్థుల్లో 33.2శాతం మంది తీసివేతల్ని చేయగా, ప్రైవేటు స్కూళ్లలో 47.8శాతం చేశారు. క్రమంగా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల మధ్య ఈ శాతంలో తేడా పెరిగింది. అయితే రెండు చోట్లా ప్రమాణాలు తగ్గాయి. 2013లో అటువంటి మామూలు తీసివేతను ప్రభుత్వ స్కూళ్లలో 18.9శాతం మంది విద్యార్థులు చేయగా, ప్రైవేటు పాఠశాలల్లో 44.6శాతం మంది చేయగలిగారు. ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో ఐదవ తరగతి విద్యార్థుల్లో సగానికిపైగా మూడవ తరగతిలో ఉండే మామూలు భాగాహారం చేయలేకపోతున్నారు. దేశవ్యాప్తంగా గ్రామాల్లోని సర్కారీ బడుల్లో ఒకటి నుంచి ఐదవ తరగతి చదివేవారిలో 68.4శాతం ప్రైవేటు ట్యూషన్ల కోసం నెలకి రూ.100 వరకూ కడుతున్నారు. ప్రైవేటు స్కూళ్లలో చదివే పిల్లలు ట్యూషన్ల కోసం నెలకి రూ.100-200 చెల్లిస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వాలు స్కూలు విద్య మీద ఏటా రూ.2,50,000 కోట్ల దాకా ఖర్చు చేస్తున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తర్వాత తెలంగాణ ప్రభుత్వం కూడా ఒక్కో విద్యార్థి మీదా నెలకి రూ.30,000–35,000 దాకా ఖర్చు చేస్తోంది. అయితే ఫలితాలు ఎలా ఉన్నాయో హైదరాబాద్‌లో స్వయంగా 2014లో తెలంగాణ ఏర్పడ్డాక రాష్ట్ర ప్రభుత్వం చేయించిన సర్వేలోనే తేటతెల్లమయ్యాయి.

హైదరాబాద్‌లోని ప్రయివేటు స్కూళ్లలో జరిపిన ప్రాథమిక సర్వే ప్రకారం, చాలామంది ఉపాధ్యాయులకు సరైన బోధనా అర్హతలు లేవు. పాఠ్యాంశాలు, పరీక్షా పద్ధతులలో మార్పుల గురించి వారికి అవగాహన లేదు. హైదరాబాద్ సహా ఐదు జిల్లాల్లో సుమారు 5,000 ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన సర్వే వివరాల ప్రకారం, 70 నుంచి 80శాతం మంది టీచర్లకి పాఠ్యాంశాలు, పరీక్షా పద్ధతులలో మార్పుల గురించి

తెలియదు. హైస్కూలు విద్యార్థుల్లో 45శాతానికి తెలుగు చదవటం, రాయటం రాదు. 60 నుంచి 80శాతం మందికి ఇంగ్లిష్ చదవటం, రాయటం రాదు. 50శాతం విద్యార్థులకు మామూలు అంకగణితం లెక్కలు చేయటం కూడా రాదు. పేరొందిన పలు ప్రయివేటు పాఠశాలల్లో కూడా మౌలిక వసతులు సరైన ప్రమాణాలతో లేవని ఈ సర్వేలో తేలింది. పాఠశాల విద్యాసంవత్సరం ప్రారంభం సందర్భంగా మే 16, 2016న తెలంగాణ విద్యాశాఖామాత్యులు కడియం శ్రీహరి సర్వశిక్షా అభియాన్ భవన్‌లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులతో జరిపిన సమీక్షా సమావేశంలో కూడా నగరంలో విద్య ఇంకా అధ్వాన్నంగానే కొనసాగుతోందని తేలింది. ప్రజాప్రతినిధులందరూ తలా ఓ కోటి రూపాయలు వేసుకోండి, కార్పొరేట్ సామాజిక బాధ్యత ఫండ్‌కు కొంత జత చేసి స్కూల్ భవనాలను బాగుచేద్దాం అని చెప్పారు తప్ప విద్యాప్రమాణాలను ఎలా బాగుచేద్దాం అనే కోణంలో అక్కడ కూడా చర్చ జరగలేదు.

విద్యాహక్కు చట్టం వచ్చాక ప్రయివేటు విద్యాసంస్థలకి గిరాకీ మరింత పెరిగింది. అంటే, పరిస్థితి ప్రభుత్వం చేయిదాటిపోయింది. ప్రభుత్వమే మంచి స్కూళ్లను నిర్మించి నాణ్యమైన విద్యను అందించేంత వరకూ విద్యార్థులు ఎదురుచూస్తూ కూర్చోవాలనటం అసంబద్ధం. ప్రయివేటులోకి వెళ్లినా మంచి చదువు వస్తుందన్న గ్యారంటీ లేదు. తల్లిదండ్రులు విద్యావంతులు, పట్టించుకునేవారు అయివుండి మంచి ప్రయివేటు స్కూళ్లకు పంపే స్తోమతు కలవారు అయితే తప్ప మంచి చదువు అందటం లేదు. ఇలాంటివారు ఇరవై శాతం లోపే ఉంటారు. మిగిలినవారికి కూడా మంచి చదువును అందించటం ఎలా? అన్నది ఇప్పుడు సమస్య.

"మన పిల్లలకి మంచి చదువు కావాలంటే మన కులం, మతం, ప్రాంతం అని చూడకుండా సమర్థుడైన ఉపాధ్యాయుడి వద్దకు పంపుతాం. వైద్యం విషయంలో కూడా అలాగే ఆలోచించి మంచి వైద్యుడి దగ్గరకు వెళతాం. కానీ మన జీవితాల్ని శాసించే రాజకీయాలను ఎంచుకునేటప్పుడు మాత్రం ఓటు కోసం ప్రలోభాలకు లోనై అసమర్థుల్ని, దోపిడీదారుల్ని ఎంచుకుంటున్నాం" అని లోక్‌సత్తా వ్యవస్థాపకుడు డా॥ జేపీ చెబుతుంటారు. అయితే పరిస్థితి ఇంకా దిగజారిందని ఇటీవల మీడియాలో వచ్చిన ఒక వార్త హెచ్చరిస్తోంది. గుంటూరు జిల్లా పల్నాడు ప్రాంతంలో ప్రయివేటు విద్యాసంస్థలు తమ స్కూలులో విద్యార్థిని చేరిస్తే స్టీలు బిందెలు, చీరలు, మిక్సీలు వంటివి ఇస్తామని చెబుతూ తల్లిదండ్రులను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాయట. వీటిపై తల్లిదండ్రులు కూడా ఆసక్తి కనబరుస్తున్నారట. ప్రజలను వారి వేళ్లతో వారి కళ్లను పొడవటం అనటానికి ఇంతకంటే భయంకరమైన ఉదాహరణ ఉండదు. అవినీతి, దేశద్రోహాలకు ఇది పరాకాష్ఠ. కాబట్టి ప్రభుత్వాలు ఏమాత్రం ఆలస్యం చేయకుండా న్యాయవ్యవస్థ ఆదేశాల కోసం చూడకుండా తక్షణం మేలుకోవాలి. ఉన్న బడ్జెట్‌లోనే అందరికీ నాణ్యమైన విద్య, ఆరోగ్యం అందించేందుకు తగిన సృజనాత్మక పరిష్కారాలను అందిపుచ్చుకుని ప్రభుత్వ-ప్రయివేటు భాగస్వామ్యంతో ముందు కార్యక్రమం ప్రారంభించాలి.

సమస్య విద్యార్థులు తక్కువగా ఉండే స్కూలు భవనాల మూసివేత స్థాయిని దాటేసింది కాబట్టి అందరికీ మంచి ప్రమాణాల విద్యను అందించటం ఎలా? అనే సింగిల్ పాయింట్‌నే తక్షణ పరిష్కారానికి ప్రాతిపదిక చేసుకోవాలి. ఇందుకోసం ప్రయివేటు భాగస్వామ్యాన్ని తీసుకోకతప్పదు. కాస్త మెరుగ్గా చదువు చెప్పగలిగే ప్రయివేటు పాఠశాలల్ని



ప్రభుత్వం గుర్తించి, అందులో చేరే విద్యార్థులకు ప్రభుత్వమే ఫీజుల్ని చెల్లించాలి. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల బాగుందనుకుంటే, సర్కారీ బడికే ఆ ఫీజును ఇవ్వాలి. ఇలా ప్రభుత్వ-ప్రయివేటు మధ్య పోటీ వ్యవస్థతో మంచి చదువును అందించాలి. విద్యాహక్కు చట్టం చెప్పినట్టు ప్రయివేటుల్ని మూసివేస్తే అమ్మ పెట్టాపెట్టదు, అడుక్కు తిననివ్వదు అన్నట్టు పరిస్థితి తయారవుతుంది. కాబట్టి ప్రభుత్వం సర్కారీ స్కూళ్ల నిర్వహణకు పరిమితం కాకుండా, అందరికీ నాణ్యమైన చదువును అందించటాన్ని లక్ష్యంగా చేసుకోవాలి. నవోదయ, గురుకుల పాఠశాలల్లో పరిమితంగానే అయినా తక్కువ ఖర్చుతో మంచి విద్యను అందించగలుగుతున్నందున ఆ ప్రమాణాల్ని ప్రతి పాఠశాలకూ వర్తింపచేయగలగాలి. ఇందులో భాగంగా బోధన, మూల్యాంకన పద్ధతుల్ని సమూలంగా ప్రక్షాళన చేయాలి. పటిష్టమైన పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. పిల్లల భద్రతకు, ఆరోగ్యపరిరక్షణకు కావలసిన రవాణా, మరుగుదొడ్లు, ఇతరత్రా మౌలిక వసతులను పటిష్టం చేయాలి. విద్యార్థుల్లో సొంత ఆలోచనాశక్తిని పెంచే దిశగా తెలుగు రాష్ట్రాల్లో గత ఏడాది ప్రవేశపెట్టిన మూల్యాంకనా పద్ధతులు మెరుగైనవే అయినా వాటిపై ఉపాధ్యాయులకు తగిన శిక్షణ లేకపోవటం వల్ల విద్యార్థులను గందరగోళపరుస్తున్నారు. ఇలాంటివన్నీ సరిచేస్తూ, 12వ తరగతి వరకూ మంచి పాఠశాల విద్యను తల్లిదండ్రుల మీద భారం లేకుండా అందించటంతోపాటు ఆ తర్వాత సీబీసీఎస్ (చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టం)తో మార్కెట్ డిమాండ్‌కనుగుణమైన కోర్సుల్లోకి ప్రవేశించేందుకు, పౌరసత్వ బాధ్యతల్ని నెరవేర్చేందుకు వీలుగా తగిన నైపుణ్యాల శిక్షణను కూడా పాఠ్యాంశాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుస్తుండాలి. ఇవన్నీ సక్రమంగా నిరంతర కార్యక్రమంలా జరగటానికి వీలుగా స్థానిక ప్రభుత్వాలకు తగిన అధికారాలను, నిధులను ఇవ్వాలి. స్థానికంగా పౌర ప్రముఖుల్ని, తల్లిదండ్రుల్ని ఇందులో భాగస్వాముల్ని చేయాలి. 1960ల ప్రాంతంలో లోక్‌సత్తా వ్యవస్థాపకుడు జేపీలాంటి సామాన్య గ్రామీణులను తీర్చిదిద్దిన సర్కారీ బడుల నమూనా నుంచి పాఠాలు నేర్చుకోవాలి. విద్యారంగాన్ని బాగుచేసి పేదరికాన్ని, వివక్షను తొలగించాలన్న ఏమాత్రం సంకల్పం ఉన్నా ఈ చర్యలను పాలకులు చేపట్టాలి. ఉపాధ్యాయుల జీతాల పెంపు మీద ఉన్న శ్రద్ధను విద్యార్థులకు చదువు అందించటం మీద కూడా చూపాలి. కాలక్రమంలో ప్రయివేటు విద్యాసంస్థలను అధిగమించే స్థాయికి ప్రభుత్వ విద్యావ్యవస్థ ఎదిగితే సంతోషమే.

దేశవ్యాప్తంగా విద్యారంగ ప్రక్షాళనకు వీలుగా రాష్ట్రాలకు మరిన్ని అధికారాలను కేంద్రప్రభుత్వం బదిలీ చేసేలా చొరవ తీసుకుని ఈ విద్యాసంస్కరణల అమలుతో తెలుగు రాష్ట్రాలు దేశానికి మార్గదర్శకత్వం వహించాలి. ◘

# బలహీన విద్యాసౌధమే సమస్యలకు మూలం!

**- డా|| జయప్రకాష్ నారాయణ్**

పశ్చిమ బెంగాల్ పాఠశాల విద్యలో ప్రమాణాలు క్షీణిస్తున్న వైనంపై పరమేష్ ఆచార్య రాసిన ఒక వ్యాసాన్ని ఇటీవల చదివాను. చక్కగా పరిశోధించి రాసిన ఆ వ్యాసం ఎంతో విజ్ఞాన దాయకంగా ఉంది. అందులో వెల్లడించిన అంశాలు విచారం కలిగించేవేగానీ ఆశ్చర్యం గొలిపేవి మాత్రం కాదు. భారత్‌లో చాలా చోట్ల పరిస్థితి అలాగే ఉంది. 1960 దశకంలో పంచాయతీల ఆధ్వర్యంలో ఉన్న పాఠశాల విద్యావిధానంలోనే నేను చదువుకున్నాను. అప్పట్లో గ్రామాల్లోని ఉన్నత వర్గాల వారికి చక్కటి విద్య పట్ల స్పృహ పెరిగింది. పాఠశాల విద్య శీఘ్రగతిన విస్తరించింది. మధ్యతరగతి, రైతు కుటుంబాలకు చెందిన వారికి చదువుకోవడానికి అవకాశాలు లభించాయి. పిల్లలకు విద్య గరపడం పట్ల, వారి భవిష్యత్తు పట్ల ఉపాధ్యాయులు ఎంతో శ్రద్ధ చూపేవారు. పాఠశాల విద్యను పెంపొందించడానికి బాగా చదువు చెప్పగల సామర్థ్యం ఉన్న ఉపాధ్యాయుల్ని, ప్రతిభావంతులైన విద్యార్థుల్ని ప్రోత్సహించడానికి రాజకీయ నాయకత్వం కూడా పోటీపడేది. ఫలితంగా ఒక తరానికి చెందిన మొత్తం యువతకు ప్రయోజనం చేకూరింది. అలా కొంతకాలం గడిచాక దాదాపు ఏకకాలంలో రెండు పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఆర్థిక పరిస్థితులు మెరుగుపడటంతో ప్రయివేటు విద్య సర్వసాధారణమైపోయింది. ఉజ్వలమైన భవిష్యత్తుకు ఇంగ్లిషు మీడియం పాస్‌పోర్టు వంటిదనే భావన ప్రజల్లో ఏర్పడింది. ఆ అభిప్రాయంతోనే ఇంగ్లిషు మీడియం పట్ల మోజుతో మధ్యతరగతికి, అగ్రకులాలకు చెందిన విద్యార్థులు ప్రయివేటు పాఠశాలలవైపు ఆకర్షితులయ్యారు. వాస్తవానికి ప్రయివేటు పాఠశాలల్లో విద్యాప్రమాణాలు అంతంత మాత్రమే. ఉపాధ్యాయులకు ఆ స్కూళ్లు చెల్లించే వేతనాలూ తక్కువే. మరోవైపు ప్రభుత్వ పాఠశాలల్లో మంచి వసతులు, చాలా స్కూళ్లలో ప్రతిభాసామర్థ్యాలు గల ఉపాధ్యాయులు ఉన్నా పలుకుబడి, అధికారంగలవారికి వాటిపై ఆసక్తి లేదు. ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను (ఎక్కువగా దళితులు, పేద కుటుంబాలకు చెందినవారు) పంపే తల్లిదండ్రులకు పలుకుబడి, స్కూళ్లను పర్యవేక్షించే శక్తిసామర్థ్యాలు ఉండవు. ఫలితంగా ఆందోళన కలిగించే రీతిలో ఆ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పడిపోయాయి. కొన్నేళ్లుగా పరిస్థితి ఎలా తయారైందంటే.. ఎవరైనా తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలకు పంపినా అక్కడ మంచి విద్యాబోధన లభించక ఆ పిల్లలు యాతనపడక తప్పదు. అంతెందుకు– ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న చాలామంది టీచర్లే తాము చదువుచెప్పే స్కూళ్లలో తమ పిల్లల్ని చేర్చడానికి సాహసించరు.



### ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్న వైనం

పాఠశాలల్లో విద్యాబోధన నాసిరకంగా ఉండటం వల్ల పేద కుటుంబాలకు చెందిన చాలామంది పిల్లల్లో ఆత్మవిశ్వాసం కొరవడుతోంది. ప్రయివేటు ఇంగ్లిషు మీడియం పాఠశాలలకు వెళ్లే అనేకమంది పిల్లలు సైతం ఇబ్బంది పడుతున్నారు. ఎందుకంటే, ఇళ్లల్లో మాతృభాష మాట్లాడే వీరు ఆ స్కూళ్లలో కొత్తకొత్త విధానాలను నేర్చుకునేటప్పుడు బలవంతంగా ఇంగ్లిషును ఉపయోగించవలసి వస్తోంది. పర్యవసానంగా ప్రయివేటు స్కూళ్లలో చదివే విద్యార్థుల్లో చాలామందికి ఇంగ్లిషులోనేకాక, మాతృభాషలో కూడా సరైన పరిజ్ఞానం ఉండటం లేదు. పాఠాలను అవగాహన చేసుకోకుండా కేవలం వాటిని కంఠస్తం చేయడంపైనే దృష్టి కేంద్రీకరిస్తుండటంతో

వారిలో విద్యాపరమైన ప్రమాణాలు దిగజారిపోతున్నాయి. బోధన మాధ్యమం అనేది విద్యకు సంబంధించిన ముఖ్యమైన అంశం అని మనం గుర్తించాలి. ఏ విద్యార్థి అయినా తన కుటుంబ సభ్యులతో, స్నేహితులతో, తన చుట్టుపక్కలనున్న వారితో మాట్లాడే భాషలోనే కొత్తకొత్త విజ్ఞానాంశాలను, పాఠాలను గ్రహించి అర్థం చేసుకోగలడు. ఆ భాష తెలుగు, హిందీ, మరాఠీ, ఇంగ్లిషు– ఏదైనా కావచ్చు. సాధారణంగా తన భావాలను నలుగురితోనూ పంచుకునే భాషలోనే విద్యార్థి తన విద్యను నేర్చుకోవాలన్నదే ఇక్కడ ముఖ్యం. జర్మనీ, ఫ్రాన్స్, జపాన్, చైనా, రష్యా ఇంకా పలుదేశాల్లో ఈ విషయమైన అధ్యయనాలు జరిపారు. మాతృభాషలో కాకుండా, ఇతర భాషలు బోధన మాధ్యమంగా నేర్పిన విద్య పిల్లల్లో తెలివితేటలను, సృజనాత్మక శక్తిని ఎదగనీయకుండా చేసిందని ఆ అధ్యయనాల్లో వెల్లడైంది. పిల్లలకు వారి మాతృభాషలో విద్యగరపని సమాజం సృజనాత్మకతలో ఉన్నత శిఖరాలను అధిరోహించలేదని పలువురు విద్వాంసులు స్పష్టం చేస్తున్నారు. అంతమాత్రాన ఇంగ్లిషును చిన్నచూపు చూస్తున్నట్టు కాదు. ఒక భాషగా ఇంగ్లిషును నేర్చుకోవడమనేది వేరే అంశం. ప్రపంచ దేశాలతో సంబంధాలకు ఇంగ్లిషు ఒక గవాక్షంలా ఉపయోగపడుతుంది. అది మనకు అవసరం కూడా. వాస్తవానికి మన పిల్లలకు ఇంగ్లిషు, తెలుగు రెండూ క్షుణ్ణంగా తెలిసి ఉండాలి. వారు ఆ రెండు భాషల్లోనూ ప్రావీణ్యం సంపాదించడం తప్పనిసరి. ఇప్పటివరకూ పిల్లలకు భాషా బోధనను నిర్లక్ష్యం చేశారు. ఇతరులతో వారు తమ భావాలను చక్కగా పంచుకునేలా వారిలో సంభాషణా కౌశలాన్ని ప్రోదిచేయలేకపోయారు. నిజానికి మనుషులు తమ భావాలను, అభిప్రాయాలను పరస్పరం చక్కగా తెలియజేసుకోవడం, సహకరించుకోవడం ద్వారా మాత్రమే జీవితంలో ఏ విజయాన్నయినా సాధించడం సాధ్యమవుతుంది. అందువల్ల పాఠశాల విద్యలో ఇంగ్లిషు, తెలుగు భాషల బోధనకు మరింత ప్రాధాన్యమివ్వాలి. అలాగే విద్యార్థుల్లో సంభాషణా కౌశలాన్ని పెంపొందించడంపైనా మరింతగా దృష్టి సారించాలి.

పాఠశాలల్లో విద్యాప్రమాణాలు క్షీణించడంతో కాలక్రమేణా విశ్వవిద్యాలయాల్లో విద్యా బోధన కూడా దెబ్బతిన్నది. స్కూళ్ల నుంచి వచ్చిన విద్యార్థులకు గట్టి పునాది లేకపోవడంతో వారిని కళాశాలలూ సరిగ్గా తీర్చిదిద్దలేకపోతున్నాయి. ఫలితంగా కాలేజీల నుంచి పట్టా పుచ్చుకున్న చాలామంది గ్రాడ్యుయేట్లలో ప్రతిభాపాటవాలు చాలా తక్కువగా ఉంటున్నాయి. క్రమేణా వీరే మళ్లీ పాఠశాలల్లో టీచర్లుగా నియమితులవుతున్నారు. తాము బోధించవలసిన సబ్జెక్టుపై తమకే అవగాహనగానీ, దాన్ని సమర్థంగా బోధించే నేర్పుగానీ వీరికి లేదు. విధాన నిర్ణేతల్లో చిత్తశుద్ధి, సమర్థత ఉన్నట్టయితే పాఠశాల విద్యకు సంబంధించిన సిలబస్, పాఠ్యపుస్తకాలు, బోధన పద్ధతులు, వాల్యుయేషన్ వంటి పలు సమస్యల్ని కొంతమంది మేధావుల సాయంతో పరిష్కరించవచ్చు కానీ, మంచి టీచర్ల కొరత మాత్రం శీఘ్రంగా పరిష్కరించలేని గడ్డు సమస్యే. లక్షలాది గ్రాడ్యుయేట్లకు బి.ఇడి డిగ్రీలున్నాయి. టీచర్లుగా పనిచేయాలనీ వారు ఉవ్విళ్లూరుతున్నారు. కానీ తమ సబ్జెక్టులోని ప్రధానాంశాల పట్ల అవగాహన, బోధనా సామర్థ్యం వారిలో అతి తక్కువ శాతం మందికి మాత్రమే ఉంది. ఒక స్కూలులో కొద్దిమంది గొప్ప టీచర్లను మాత్రమే మనం గుర్తించగలం. కావలసింది అది కాదు. అన్ని పాఠశాలలకు ఉపకరించేలా మంచి ప్రతిభాపాటవాలు గల టీచర్లను విశ్వవిద్యాలయాలు తయారుచేయాలి. ఉన్నత విద్యావిధానం విఫలమైతే మనకు తగినంతమంది పట్టభద్రులు లభించరు. అంతే కాదు– సమాజాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలను పరిష్కరించలేం.

**లోక్‌సత్తా ప్రతిపాదనలు**

మనదేశంలో చాలాచోట్ల పాఠశాల విద్య, యూనివర్సిటీ విద్య రెండూ విషమ పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. వీటిలో ఒకదాన్ని మెరుగుపరచకుండా రెండోదాన్ని మెరుగుపరచలేం. ప్రస్తుతం మనదేశం ఎదుర్కొంటున్న సంక్షోభాల్లో ఇదీ ఒకటి. ఈ సంక్షోభ పరిష్కారానికి ఆచరణాత్మకమైన కొన్ని చర్యలను లోక్‌సత్తా సూచిస్తోంది. అవి.. స్కూలు స్థాయి విద్యలో కొన్ని సంస్కరణలు చేపట్టాలి. ఏడో తరగతి వరకు పరీక్షలను తెలుగులో లేదా విద్యార్థుల మాతృభాషలో నిర్వహించాలి. అయిదు, ఏడు, పదో తరగతుల సిలబస్‌ను సబ్జెక్టులవారీగా సమీక్షించాలి. సిలబస్‌లోని ముఖ్యాంశాలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించి వాటికి గట్టి పునాదులేర్పరచాలి. సబ్జెక్టులవారీగా పాఠ్యపుస్తకాలను సమీక్షించాలి. ఆసక్తిగొలిపే విధంగా వాటిని రూపొందించాలి. పరస్పర సమన్వయపూరకంగా విద్యను అందించేలా పాఠ్యపుస్తకాలను తీర్చిదిద్దాలి. అవి రిఫరెన్స్‌లా ఉండాలేతప్ప వాటిని బలవంతంగా రుద్దరాదు. విద్యార్థుల్లో విశ్లేషణ

సామర్థ్యాలను, విజ్ఞానాన్ని ఉపయోగించే తీరును, తమ అభిప్రాయాలను, ఆలోచనలను వెల్లడించడంలో నైపుణ్యాన్ని వెలికితీసేలా పరీక్షల విధానాన్ని మార్చాలి. ఈ ప్రతిపాదిత విధానంలో అయిదు, ఏడు, పదవ తరగతులలో ప్రతి సబ్జెక్టుకు నమూనా ప్రశ్నాపత్రాలు తయారుచేయాలి. అయిదు నుంచి పది వరకు ప్రతి క్లాసుకు పరీక్షలు నిర్వహించాలి. విద్యార్థుల ప్రతిభను అంచనావేయడానికి ఒక బోర్డును ఏర్పాటు చేయాలి. విద్యార్థుల సామర్థ్యం, విద్యాప్రమాణాలను తులనాత్మకంగా అధ్యయనం చేయాలి. క్లిష్టమైన మరో సమస్య జవాబుదారీకి సంబంధించినది. ఇందుకు పాఠశాల విద్యాకమిటీలను పటిష్టం చేయాలి. విద్యాపరంగా విజయం సాధించిన మాజీ విద్యార్థులు, మాజీ ఉపాధ్యాయులకు పాత్ర కల్పిస్తూ వీటిని పరిపుష్టం చేయాలి. ఇక టీచర్లకు సంబంధించిన సమస్యల విషయానికొస్తే ఒక క్లాసుకు ఒక టీచర్ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. జనాభా లెక్కల సేకరణ, ఎన్నికల వంటి సందర్భాలలో తప్ప, విద్యకు సంబంధించని మరి ఏ ఇతర విధులూ టీచర్లకు అప్పగించరాదు. టీచర్లు పొందిన శిక్షణను కోర్సులవారీగా, పాఠశాలలవారీగా సమీక్షించాలి. పాఠశాల విద్యాకమిటీలను ఏర్పాటు చేయాలని లోక్‌సత్తా చాలాకాలం నుంచి వాదిస్తూ వస్తోంది. ఎన్నికైన విద్యార్థుల తల్లిదండ్రులతో ఆ కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం చట్టం చేసింది. ప్రభుత్వం ఆ చట్టం చేయటం లోక్‌సత్తా విజయమే. నిజానికి ఆ చట్టంలో రెండు లోపాలున్నాయి. మొదటిదేమిటంటే, ఆ కమిటీలు దుర్బలమైనవి. పాఠశాల నిర్వహణలో వాటికి చెప్పుకోదగిన పాత్ర లేదు. పాఠశాల విద్యాకమిటీలను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు టీచర్ల యూనియన్ల నుంచి ప్రతిఘటన ఎదురైంది. సంఘటిత ఉద్యోగుల ఆగ్రహాన్ని చవిచూడవలసి వస్తుందేమోనని రాజకీయ నాయకులు భయపడ్డారు. ఫలితంగా కమిటీల ఏర్పాటుకు సంబంధించిన చట్టం దుర్బలంగా రూపుదిద్దుకుంది. ఆ చట్టంలోని రెండో లోపమేమిటంటే– సాధారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల తల్లిదండ్రులు పేదవారు, నిరక్షరాస్యులే. ఒకవేళ అవకాశం లభించినా స్కూళ్లను నిర్వహించే దక్షతగానీ, లేదా వాటి పనితీరును మెరుగుపరిచే నైపుణ్యంగానీ వారికి లేదు. అందువల్ల పాఠశాల విద్యాకమిటీలకు నిజమైన అధికారం లభించేలా మనం ఇప్పుడు పోరాడాలి. దీక్షాదక్షతలు, విజ్ఞానం, వివేకం గల వ్యక్తులకు ఆ కమిటీల్లో పాత్ర కల్పించాలి.


## విప్లవాత్మక మార్పులు అవసరం

ఉన్నత విద్యారంగంలో సంక్షోభ పరిష్కారానికి పలు మార్గాలున్నాయి. ఉన్నత విద్యకు సంబంధించి అమెరికా విధానం అనేక విధాలుగా అనుసరణీయం. అమెరికాలో విద్యార్థులకు తమకు నచ్చిన విద్యను అభ్యసించే స్వేచ్ఛ ఉంటుంది. పలురకాల సబ్జెక్టుల నుంచి తమకు అభిరుచి ఉన్న సబ్జెక్టును వారు ఎంపిక చేసుకోవచ్చు. సమస్యల్ని పరిష్కరించడానికి దోహదం చేసే విధంగా అక్కడి విద్య ఉంటుంది. అంతేకాదు సామాజిక సమస్యలకు విద్యకు లంకె ఉంటుంది. పరీక్షల విధానంలో, జవాబు పత్రాలను దిద్దే పద్ధతుల్లో, టీచర్ల పనితీరును అంచనా కట్టే తీరులో విప్లవాత్మక మార్పులు చేర్పులు చేస్తుంటారు. వాస్తవ జీవితానికి సంబంధించిన అంశాలకే పరిశోధనల్లో ప్రాముఖ్యమిస్తుంటారు. మనదేశంలో ఉన్నత విద్యలో ఇటువంటి మార్పులను తీసుకురావాలి. విద్యారంగంలో సంస్కరణోద్యమానికి విద్యార్థులను సమీకరించడానికి ముందుగా మనం మేధోపరమైన భూమికను సిద్ధం చేయాలి. హ్యూమానిటీస్ అండ్ లిబరల్ సైన్సెస్, బేసిక్ సైన్సెస్, మెడిసిన్ అండ్ అలైడ్ సైన్సెస్, ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ– విద్యకు సంబంధించి ఇవి ఎంతో విస్తృతమైన విభాగాలు. ఈ నాలుగు విభాగాలను మనం క్షుణ్ణంగా పరిశీలించవలసిన అవసరం ఉంది. విద్యకు నిధుల కొరత ఉన్న మాటా నిజమే. భారత ప్రభుత్వం స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో 3.2శాతం మాత్రమే విద్యపై వ్యయం చేస్తోంది. ఆర్థికంగా అభివృద్ధి చెందిన చాలా దేశాలు తమ జీడీపీలో విద్యపై ఆరు నుంచి ఏడు శాతం వరకూ ఖర్చు చేస్తున్నాయి. విద్యాభివృద్ధి కేవలం ఆర్థిక వనరులకు సంబంధించిన అంశం మాత్రమే కాదు. మానవ వనరుల్ని పూర్తిగా వినియోగించుకోలేకపోవడం మన సమాజాన్ని పట్టిపీడిస్తున్న అతిపెద్ద సమస్య. కులమతాలతో నిమిత్తం లేకుండా, ప్రతిభా సామర్థ్యాలుగల పిల్లలందరికీ నాణ్యతతో కూడిన పాఠశాల విద్యను, ఉన్నత విద్యను అందుబాటులోకి తేవడం ద్వారా మాత్రమే ఆ సమస్యను అధిగమించగలం.

(జేపీ 'భవిష్యత్ భారతం' కాలమ్‌లో భాగంగా మార్చి 18, 2002న ఈనాడులో ప్రచురితమైన వ్యాసం) ◘

# జేపీ నా విద్యార్థిగా గర్వపడతాను

***నాణ్యమైన విద్య, ఆరోగ్యాలను రాజకీయానికి, పాలనకు, సమాజానికి కేంద్రబిందువు చేసేందుకు బహుముఖ పోరాటం చేస్తున్న లోక్‌సత్తా వ్యవస్థాపకుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ గురించి ఆయనకు సర్కారీ స్కూలులో పాఠాలు చెప్పిన ఉపాధ్యాయుడు నాదెళ్ల వెంకట గోపాలరావుగారు 2009 ఎన్నికల సందర్భంగా ప్రజలనుద్దేశించి రాసిన లేఖ ఇది. వివక్ష తొలగింపులో, ఎదిగేందుకు సమానావకాశాలను అందించటంలో కీలకమైన పాఠశాల విద్య ప్రక్షాళనకు స్ఫూర్తినివ్వాలనే ఉద్దేశంతో ఈ లేఖ పూర్తిపాఠాన్ని అందిస్తున్నాం...***



"పుట్టుకతో వివక్ష తొలగి తీరాలి– అందరికీ ఒకే న్యాయం– అందరికీ ఒకే అవకాశం అందితీరాలి", "లోక్‌సత్తా– ఇది మీ సత్తా".. ఈ స్లోగన్స్‌తో రాజకీయ ప్రచారం చేపట్టిన లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకుడు చిరంజీవి జయప్రకాష్ నా విద్యార్థియైనందుకు నేనెంతో గర్వపడతాను. అతనిలో ఆనాటి లోక్‌నాయక్ జేపీని, లాల్‌బహదూర్ శాస్త్రిని, రాజేంద్ర ప్రసాద్‌లాంటి మహోన్నత నాయకులను చూస్తాను.

కుటుంబ పాలన, వారసత్వ పాలన యీ ప్రజాస్వామ్యంలో ఉండకూడదంటాడు. సబ్సిడీలు, బ్యాంకు రుణాల మాఫీ వంటి తాత్కాలిక ఉపశమనాలతో ప్రజలు మరింత పేదలుగా, సోమరులుగా, బానిసలుగా మారతారంటాడు. ప్రజలు తమ కాళ్లపై తాము నిలబడే సత్తా రావాలంటాడు. పెక్కు ప్రలోభాలతో ప్రజల్ని మభ్యపెట్టి రాజకీయ నాయకులు వారిని మోసగించుచున్నారని అతని ఆవేదన.

చిన్నప్పటి నుంచి జేపీ మహామేధావి. గ్రుడ్డిగా ఏ విషయాన్నీ నమ్మేవాడు కాదు. ఐఏఎస్ పదవిని అతి పిన్నవయసులో కనీసం పెన్షన్ కూడా అందుకోకుండా గడ్డిపరకతో సమానంగా చూచి వదిలేశాడు. కలెక్టరు పదవియంటే సామాన్యమైనది కాదు. ప్రభుత్వ కార్యదర్శులంతా ఈ పదవి తర్వాతనే ప్రమోట్ అవుతారు. మందీ–మార్బలం–ఇదే బలగంగా గల సేవాజనంతో అడుగడుగునా నీరాజనాలు అందుకునే అవకాశాలు–దండిగా డబ్బు సంపాదించుకొనే అవకాశాలు, డాబు–దర్పాలతో ఆనందంగా ఎ.సిలతో భార్యాబిడ్డలు, బంధుమిత్రులతో దర్జాగా గడిపే అవకాశాలన్నింటినీ తృణప్రాయంగా విసర్జించి ప్రజాసేవకే అంకితమైన కారణజన్ముడతడు. పోనీ ఏమైనా ఆస్తిపరుడా అంటే, అదీ లేదు. మధ్యతరగతి కుటుంబానికి కూడా క్రింది తరగతి స్థాయికే చెందినవాడు. అతి సామాన్య జీవితంతో హాయిగా తృప్తి పడే మనస్తత్వము అతనిది. తదనుగుణంగా భార్యాబిడ్డలు కూడా. ఈ కఠోర త్యాగానికి వెనక అర్థాంగి రాధ త్యాగమే గొప్పదనిపిస్తుంది. మరి తల్లిదండ్రులు ఎందుకీ పేరుపెట్టారోగానీ అసలు ఆ లోక్‌నాయక్ జయప్రకాష్ కూడా ఇంతే. 1976 వరకు ఎమర్జెన్సీ చీకటిరోజుల నెదురీది గెలిచిన మహానుభావుడే ఆ జయప్రకాష్.

ప్రస్తుతము లోకం పోకడంతా భయంకరముగా యుంది. అంతా రౌడీరాజ్యం. ఆడదానికి అండ లేదు. మంచికి, న్యాయానికి, ధర్మానికి చోటు లేదు. కనీసం వాటి సానుభూతిపరులకు కూడా ధైర్యంలేని పరిస్థితి. ఎక్కడ చూచినా రౌడీలతో, డబ్బుతో, మద్యముతో ఓట్లు వేయించుకునే పరిస్థితే. విపరీతంగా ప్రజాధనం దోపిడీ– ఈ పరిస్థితులకు– ఈ కాలానికి ఎదురీత ఎంత సాహసమో– అయినా ఈ పోకడకు ఎక్కడో ఒకచోట బ్రేకు పడాలని కారణజన్ముడుగ, రాజకీయ సంస్కరణ సంస్కర్తగా ముందుకు వచ్చిన మన జేపీ విద్యార్థి దశ ఎలాయున్నదీ తెలియజేయాలనిపించింది.

జయప్రకాష్ విద్యార్థి దశ నుంచే మంచి ధైర్యశాలి. శారీరకంగా బలహీనుడేగానీ మంచి దృఢమైన మనోధైర్యముగల ధీశాలి–బుద్ధిమంతుడు–నీతిపరుడు–మంచి క్రమశిక్షణ కలవాడు. తోటిమిత్రులతో కలిసిమెలిసియుండేవాడు. శారీరకంగా

బలహీనుడగుటచే ఆటల పట్ల అంతగా శ్రద్ధ కనబరచలేదు. అతనితో మూడేళ్ల నా అనుబంధమును తెలియ జేయాలనిపించింది.

నేను 1965వ సంవత్సరం ఆగస్టులో నందిగామ తాలూకు చింతలపాడు నుండి కంకిపాడు సమీపంలోగల గొడవర్రు హైస్కూలుకు కావాలని సైన్సు టీచర్‌గా ట్రాన్స్‌ఫర్ చేయబడ్డాను. కృష్ణా జిల్లాలో విద్య–ఆటలలో గొడవర్రు హైస్కూలుకు అప్పట్లో ప్రత్యేకస్థానముంది. అప్పట్లో గుంటూరు జిల్లాలో సంగం జాగర్లమూడి హైస్కూలులో కొత్త రాజబాపయ్యగారనే హెడ్మాష్టరు గారు మంచి ఫలితాలను చూపి రాష్ట్ర, దేశ ఖ్యాతిని పొందారు. వారి బాటలోనే ఆ జిల్లాలో వెల్లటూరు, దోనేపూడి, కొల్లూరు, దుగ్గిరాల స్కూళ్లు కూడా నడిచాయి. ఆ పంథాలోనే మన జిల్లాలో కూడా వేమూరి రాధాకృష్ణయ్యగారు, యలమంచిలి గోపాలరావుగారు, అన్నే ఉమామహేశ్వరరావుగారు, ఈడ్పుగంటి వెంకటేశ్వరరావు గారలు ప్రధానో పాధ్యాయులుగా మంచి ఫలితాలనందుకొని మార్గదర్శకులయ్యారు. 1965లో గొడవర్రు హైస్కూలులో మేమంతా కష్టపడి మేమంతా నూటికి నూరుశాతము ఫలితాలను అందుకొనిన మధురానుభూతులవి. గొడవర్రు హైస్కూలు ప్రముఖ సోషలిస్టు నాయకుడు గుత్తా రాజారావు నెలకొల్పారు. వారు ఆ గ్రామానికి సర్పంచ్‌గా చాలాకాలం పనిచేశారు. విద్య పట్ల వారికి గల ప్రోత్సాహము మా ఉపాధ్యాయులకు ఎంతగానో తోడైంది. ఆడపిల్లల్ని చదువులకై బయటకి పంపే అవకాశము లేనిరోజుల్లో గొడవర్రు గ్రామం నుండి ఎందరో విద్యావంతులై ఉన్నత పదవుల్లో కనబడుచున్నారు.

అందుకే గొడవర్రు స్కూల్లో చదివించాలని తల్లిదండ్రులు గొడవర్రులోనే కాపురముండి పిల్లల్ని చదివించిన సంఘటనలు చాలా కలవు. ఈ పరిస్థితులే మన జేపీ గొడవర్రు హైస్కూల్లో చేరటానికి కారణమయ్యాయి. అతని తండ్రి నాగభైరవ వెంకటేశ్వరరావు రైల్వేలో గార్డుగా పనిచేస్తుండేవారు. వీరిది ఇందుపల్లి ప్రక్కనగల వేమండ స్వగ్రామము. అయితే అత్తగారిది గొడవర్రు. పాత బంధుత్వమే. వెంకటేశ్వరరావుగారి మామగారు దాసరి కోటయ్యగారు. అత్తగారు సీతారావమ్మ. భార్య పేరు బాలమ్మ (అసలు పేరు బాలాత్రిపుర సుందరి). మన జేపీ పూర్తి పేరు నాగభైరవ జయప్రకాష్ నారాయణ్. జేపీకి ఇద్దరు తమ్ములు. అన్నలు, చెల్లెళ్లు లేరు. దాసరి కోటయ్యగారు తన మనుమడిని వెంటబెట్టుకొని వచ్చి హైస్కూల్లో చేర్పించాడు. ఉద్యోగరీత్యా జేపీ తండ్రి వెంకటేశ్వరరావుగారికి తీరిక తక్కువకావటంతో జేపీ చదువుల పట్ల తాతగారైన కోటయ్యగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొన్నారు. జేపీ పెద్దమ్మ యలమంచిలి శేషమ్మగారు గొడవర్రు



వాస్తవ్యులే. ఆమెకు సంతానం లేదు. భర్తకూడా చిన్నవయసులోనే స్వర్గస్తులైనారు. జేపీ పెంపకంలో పెద్దమ్మ శేషమ్మగారు కీలకపాత్ర పోషించారు. వీరింటికి దగ్గరలోనే మేముండే వసతిగృహం ఉండేది. శేషమ్మగారు నా భార్య శారదతో జేపీని గురించి శ్రద్ధ తీసుకొనవలసిందిగా కోరేది. అట్లే తాతగారైన కోటయ్యగారు, మేనమామ నాగేశ్వరరావుగారు నా వద్ద జేపీని గురించి వాకబు చేసేవారు.

పూవు పుట్టగానే పరిమళం గుభాళిస్తుందనటానికి జేపీయే ఉదాహరణ. నా వద్ద జేపీ 8,9,10 తరగతులు చదివాడు. అప్పట్లో చాలా బలహీనంగా, నీరసంగా కన్పించేవాడు. కానీ నోరు విప్పితే కంగుకంగుమని స్వరం ఉండేది. ప్రతిరోజూ సంచెడు పుస్తకాలతో చంకన తగిలించుకుని స్కూలుకు వచ్చేవాడు. స్కూలుకు ఎన్నడూ ఆలస్యమెరుగడు. అల్లరి ఎరుగడు. అతి సాదాసీదా అలవాట్లు. కనీసం కాళ్లకు చెప్పులు కూడా ఎరుగడు. బాగా కష్టపడే తత్వము. ఎప్పుడూ మొదటి బల్లపైనే కూర్చొనేవాడు. కేవలం టీచర్ చెప్పేదానిపై ఆసక్తికలవారు అలాయుంటారు.

8వ తరగతిలో మొదటిరోజునే నా దృష్టిలో పడ్డాడు. అతని పేరుతోపాటు ప్రవర్తన నన్ను బాగా ఆకర్షించింది. అందుకే అతనంటే నాకంత యిష్టమైనది. దిగువ తరగతులలో అతనికి బాగా తోడైన ఉపాధ్యాయుడు మండవ వెంకట సుబ్బారావుగారు. ఆయన సెకండరీ గ్రేడు టీచర్. వారిది కృష్ణా జిల్లా చల్లపల్లి మండలంలోని ఆముదార్లంక గ్రామము. జేపీతో నా అనుభూతులు తెలియజేస్తాను. ఏదోకరకంగా పాఠము చెప్పుకుపోదామనుకుంటే అతని ముందు సాధ్యపడదు. అడుగడుగునా ప్రశ్నలు వేసేవాడు. నేను నిజానికి అతని వలననే ఒక సమర్థుడైన ఉపాధ్యాయుడిగా రాణించానని తలుస్తా. ప్రిపరేషన్ లేకుండా ఉపాధ్యాయుడు తరగతి గదిలో అతని ముందు నిలబడలేడు. ఆ చిన్ని వయస్సులోనే అతడు అలా ఉండేవాడు. ఆ మాటకొస్తే ఒక సంఘటన నాకు యిప్పటికీ గుర్తుంది. 8వ తరగతిలో రసాయనక శాస్త్రపు



సమీకరణాలు సిలబస్‌లో యుండేవి. గంధకికామ్లము అనే పాఠంలో దానిని తయారుచేయడానికి థియరీ చెప్పి బోర్డుపై సమీకరణాలు వేశాను.

ఎస్‌వో2+హెచ్‌టూవో=హెచ్2ఎస్‌వో4 అని వ్రాశాను. వెంటనే జేపీ లేచి ఆ ఈక్వేషన్ తప్పండి అని అన్నాడు. నిజానికి నేను ఖంగుతిన్నాను. నన్ను నేను సరిచేసికొని మనస్సులోనే సల్ఫర్ డై ఆక్సయిడ్ (ఎస్‌వో2) నీటిలో (హెచ్2వో) కరిగి గంధకికామ్లము ఏర్పడే ముందు సల్ఫ్యూరస్ ఆమ్లము (హెచ్2ఎస్‌వో3) ఏర్పడుతుంది. సల్ఫ్యూరస్ ఆమ్లము (హెచ్2ఎస్‌వో3) గాలిలో ఆక్సిజన్ (వో2)ను గ్రహించి గంధకికామ్లము (హెచ్2ఎస్‌వో4)గా మారుతుంది అని చెప్పగా వాటన్నింటినీ ఈక్వేషన్లలో చూపమన్నాడు. అపుడు ఈక్వేషన్స్ వేసి చూపాను.

ఎస్‌వో2+హెచ్2వో= హెచ్2ఎస్‌వో3


2హెచ్2ఎస్‌వో3+వో2= 2హెచ్2ఎస్‌వో4

ఇవి చూచిగానీ శాంతించలేదు. అయినా ప్రయోగం చేసి చూపాలన్నాడు. నేను గైడ్ చేస్తూ అతనితోనే హెచ్2ఎస్‌వో4ని తయారుచేయించాను. నీలి లిట్మస్ పేపర్ వేసి ఎర్రగా మారిందని తృప్తి చెందాడు. రేపటి పాఠాలు యీరోజు రాత్రే ప్రిపేర్ కాగలడని నా అంచనా కూడా.

ఇలా ఎన్నో సంఘటనలు. బయాలజీ పాఠం చెప్పుచున్నాను. "కప్ప–జీర్ణమండలము" అను అంశాన్ని చెప్పవలసి వచ్చినప్పుడు 'ఫ్రాగ్ డైజెస్టివ్ సిస్టమ్'ను మ్యాప్‌తో చూపాను. కానీ జేపీ సరిపెట్టుకోలేదు. కప్పను కోసి చూపాలన్నాడు. కప్పను చంపాలంటే కొంచెం సందేహించాను. వెంటనే అతడు లేచి, రేపు కప్పని, క్లోరోఫాంని తెస్తానండి అని అన్నాడు. మర్నాడు ఉదయమే కంకిపాడు నడిచివెళ్లి క్లోరోఫాం తీసుకొని కప్పను పట్టుకువచ్చాడు. ఒక బేసిన్‌లో నీరు పోసి దానిలో క్లోరోఫాం వేసి అందులో కప్పను వేశాడు. కొంతసేపటికి కప్ప చనిపోయింది. ఆ తర్వాత నేను డిసెక్ట్ చేశాను. జీర్ణవ్యవస్థను పూర్తిగా అర్థం చేసికొన్నాడు. దానితోపాటు కప్ప దంతాలు, నాలుక, గుండె ఎలా ఉన్నదీ చూచాడు. మిగిలిన విద్యార్థులకు కూడా తానే ఎక్స్‌ప్లెయిన్ చేసేవాడు. అప్పుడు శాంతించేవాడు. నిజంగా 'స్వేచ్ఛ సంతోషాలున్న వాతావరణంలోనే విద్యను బోధించాలి' అనే నినాదంతోనే శాంతినికేతన్‌ని రవీంద్రనాథ్ ఠాగూర్ స్థాపించారు. ఈ పరిస్థితుల్లోనే బోధనయుండి, గురుశిష్యుల సంబంధము దగ్గరకు వచ్చి ఆప్యాయతతోయుంటే చాలామంది శిష్యులు మెరుగయ్యెదరు.

నేను పనిచేసిన ప్రతి స్కూల్లోనూ సైన్సు క్లబ్ ఏర్పరుచుట నా అభిమతము. గొడవర్రులో పనిచేసిన మూడేళ్లూ సైన్స్ క్లబ్‌కి జేపీయే సెక్రటరీ. నెలకు రెండుమారులు క్లబ్ సమావేశం జరిగేది. క్లబ్ ఆధ్వర్యంలో క్విజ్, డిబేట్లు, వ్యాసరచన– యిలాంటి పోటీలుండేవి. జేపీ చాలా సమర్థతతో నిర్వహించేవాడు. అతని స్వరము చాలా గంభీరముగాయుండేది. అన్ని తరగతుల విద్యార్థులు, ఉపాధ్యాయులందరూ సమావేశములో పాల్గనేవారు. ఆ రోజుల్లోనే అంత పిన్నవయస్సులోనే మాట్లాడటానికి జేపీకి స్టేజి ఫియర్ ఉండేది కాదు. ధారాళంగా తెలుగు, ఇంగ్లిషులలో మాట్లాడేవాడు. ఇంటి వద్ద ఎక్కువగా చదివేవాడు కాదు. తరగతి గదిలోనే ఏకాగ్రత కలిగివుండేవాడు. ఆచార్యుడు తన శిష్యులకు విలువిద్య పరీక్ష పెట్టినప్పుడు దురోధనాదులకు చెట్టుపై పక్షియేకాక చెట్టు యొక్క కాయలు, పూవులు, ఆకులు ఇవన్నీ కన్పించాయి. కానీ అర్జునుడికి ఒక్క పక్షి మాత్రమే కనిపించింది. అందుకే అర్జునుడిపై ఆచార్యునికి అంత ప్రేమ. మన జేపీకి కూడా గురువుల ఆశీస్సులు పరిపూర్ణంగా అందాయి. అతనికి పదవ తరగతి పూర్తయ్యాక నాకు మోపిదేవి హైస్కూలుకు ట్రాన్స్‌ఫర్ వచ్చింది. అతనిని వదిలిరావటం నాకు చాలా బాధ కలిగించింది.

గొడవర్రులో హైస్కూలు విద్య పూర్తయ్యాక విజయవాడలోని లయోలా కళాశాలలో ఇంటర్మీడియెట్, ఆ తర్వాత గుంటూరు వైద్యకళాశాలలో మెడిసిన్, ఆ తర్వాత ఐఏఎస్ చేసి వివిధ హోదాల తర్వాత కలెక్టరు కావటం జరిగింది. ప్రకాశం జిల్లాలో కలెక్టరుగా పనిచేసినపుడు రైతాంగానికి ఆయన సేవలు మరువలేనివి. మరి స్వార్థపర రాజకీయాలలో ఇమడలేక తన పదవిని త్యజించి లోక్‌నారాయణ్ దారిలోనే యీ జయప్రకాష్ కూడా ప్రజాసేవనే ఎంచుకొని నిస్వార్థముగా, నిజాయితీగా, డబ్బు, మద్యములకు దూరంగా ఉండే లోక్‌సత్తా పార్టీని స్థాపించి ప్రస్తుతము ఎన్నికల బరిలో దిగటమైనది. ప్రజలు ఆయన ఆశయాలను అర్థం చేసుకుని తగురీతిని స్పందించగలరని ఆశిద్దాం."




**- నాదెళ్ల వెంకటగోపాలరావు**

(రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత)

రిటైర్డ్ హెడ్‌మాస్టర్, జెడ్.పి హైస్కూలు, మొవ్వ

# మన విద్యాలయాలు నిరుద్యోగుల కార్ఖానాలు

- ఆకార్ పటేల్




ప్రధాని నరేంద్ర మోదీ కరస్పాండెన్స్ కోర్సు డిగ్రీని వెతికి ఇవ్వాలని గుజరాత్ విశ్వవిద్యాలయాన్ని కోరారు. వాళ్లు నా డిప్లొమాను కూడా వెతికిపెడితే బావుంటుందని నా ఆశ. బరోడాలోని ఎమ్.ఎస్ విశ్వవిద్యాలయంలో నేను రెండేళ్ల (1987-89) కోర్సు చేశాను. చిట్టచివరి పరీక్షలు రాసేశాక సర్టిఫికెట్ తీసుకోకుండానే వచ్చేశాను. ఆ కోర్సు ఇంచుమించుగా నిరర్థకమైనది, సమయాన్ని వృధా చేసేది కావటం వల్లనే నేనా సర్టిఫికెట్ తీసుకోవాలని కూడా అనుకోలేదు. వస్తు తయారీ రంగం భారతదేశపు అతి పెద్ద సమస్యగా ఉన్న నిరుద్యోగానికి గొప్ప పరిష్కారాన్ని చూపగలదని అంటున్నారు కాబట్టి, ఈ విషయం చెప్పాల్సి వచ్చింది. అది నిజమేనా? నేనలా అనుకోవటం లేదు. ఎందుకో చూద్దాం.

2011లో హార్వర్డ్ 'కెన్నడీ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్'కు చెందిన లాన్ ప్రిచెట్ భారత విద్యావిధానం గురించి ఇలా చెప్పారు:

"భారత ఉన్నత వర్గాలకు నిజంగానే గొప్ప విద్య అందుతోంది.. ప్రపంచస్థాయిలో పదిహేనేళ్లు పైబడ్డ 10శాతం అగ్రశ్రేణి విద్యార్థులను ఎక్కువగా తయారుచేసే దేశాలేవో చూస్తే భారత్ మొదటి వరసలో ఉంటుంది. అది ఏడాదికి 1,00,000 మంది ప్రపంచస్థాయిలోని 10శాతం అగ్రశ్రేణి విద్యార్థులను తయారుచేస్తుందని అంచనా.

ప్రపంచ స్థాయిలోని 10శాతం అగ్రశ్రేణి విద్యార్థులు 1,00,000 మందిని తయారుచేసే దేశమే.. ఎలాంటి నైపుణ్యాలూ లేని వారిని లక్షల్లో తయారుచేస్తుందంటే నమ్మశక్యం కాదు".

ఈ మాటలు కటువుగా ఉన్నాయా? కాదంటాను. నా అనుభవం ఏమిటో చెబితే మీరూ ఆ మాటలు సమంజసమైన వేనని అంగీకరిస్తారు. ప్రిచెట్ చెప్పిన అధ్వానమైన విద్యకు సంబంధించి మొదటి అంశం, ప్రాథమిక పాఠశాల స్థాయిది. ఆ స్థాయి పిల్లల చదవగల, లెక్కించగల శక్తిసామర్థ్యాలపై ఇప్పటికే చాలా పరిశోధనలు జరిగాయి. కాబట్టి అదే విషయాన్ని మళ్లీ ఇక్కడ ఏకరువు పెట్టను. ఇక ఆయన చెప్పిన రెండో అంశం, ప్రత్యేక రంగాలకు సంబంధించినది. మనదేశంలోని ఎంబీఏ పట్టభద్రులలో 7శాతం మాత్రమే ఉద్యోగాలలో

నియమించదగినవారని 'అసోసియేషన్ ఆఫ్ ఇండియాస్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ' (అసోచాం) కొద్దిరోజుల క్రితం జరిపిన అధ్యయనంలో తెలిసింది.

ఐటీ పరిశ్రమలో కూడా అలాంటి పరిస్థితే కనిపిస్తుంది. మన పట్టభద్రుల్లో 90శాతం, ఇంజినీర్లలో 75శాతం శిక్షణ గరపటానికి తగిన అర్హతలు లేనివారని 'నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీసెస్ కంపెనీస్' (నాస్‌కామ్) అధ్యయనం నిర్ధారించింది.

మన విద్యాసంస్థలు ఉద్యోగాల్లో నియమించలేని భారతీయులను తయారుచేస్తున్నాయి. 'మేక్ ఇన్ ఇండియా'ను గొప్ప వ్యూహంగా చెయ్యాలంటే వ్యవసాయ పనులలో ఉన్నవారికి తగిన శిక్షణనిచ్చి ఫ్యాక్టరీ ఉద్యోగాలకు తరలించాల్సి ఉంటుంది. ఈ కర్తవ్యాన్ని పాలిటెక్నిక్ కళాశాలల స్థాయిలోనే నిర్వహించాల్సి ఉంది. నేను జౌళి సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించి రెండేళ్ల డిప్లొమా కోర్సును చదివాను. అప్పుడు నాకు నేత మగ్గాన్ని వాడటం, వడకటం తదితర దారం తయారీపనులు ఎలా చెయ్యాలో బోధించారు. పాలిటెక్నిక్ కళాశాలలన్నీ అక్కడ ఉండాలని కోరుకోని వారితోనే నిండిపోయి ఉన్నాయని ఇక్కడ ముందుగా తెలుసుకోవాలి.

మాలో చాలామందిమి అప్పుడే పదో తరగతి పాసైన 16 లేదా 17 ఏళ్ల ప్రాయం వాళ్లం. ఇంకా పెద్ద చదువులు చదవాలనే ఆసక్తిగానీ లేదా గొప్ప ఆశయాలుగానీ లేని వాళ్లం. పాఠశాల చదువు పూర్తి చేశాక, డిగ్రీ కళాశాలలో చేరలేక అక్కడికి చేరిన బాపతు వాళ్లం. బ్లూ కాలర్ (పారిశ్రామిక కార్మికులుగా) పనులు చేయాలని చేరినవాళ్లు ఎవరైనా ఉన్నట్టు నాకైతే గుర్తు లేదు.

**నా రెండేళ్ల పాలిటెక్నిక్ కళాశాల చదువు అనుభవం ఇది:**

- మేం పనిచేసిన యంత్రాలు నిజంగా పనిచేసేవేం కాదు. అంటే ఆ యంత్రాలను మేం చూడగలమే తప్ప వాటితో పనిచేయించలేం. ఒక కార్మికుడు పనిచేసినట్టుగా మేం వాటితో పనిచేసి ఎరుగం.
- పరికరాలు తదితర సాధన సంపత్తి అంతా కాలం చెల్లినవి (నెహ్రూ ప్రారంభోత్సవం చేసిన యంత్రాలు, అంతకంటే పూర్వకాలం నాటివి కూడా). చాలా వరకు పనిచేయని యంత్రాలపైనే జాకార్డ్, డాబీ నేత పనిని మాకు నేర్పారు. వాటర్ జెట్ లూమ్స్‌గానీ, వడకడానికి సంబంధించిన నిజమైన ఆధునిక సాధన సంపత్తిగానీ ఏవీ ఉండేవి కావు. దశాబ్దాల క్రితం అహ్మదాబాద్ మిల్లులలో ఉపయోగించిన పత్తిని వడకడానికి సంబంధించిన యంత్రాలపైనే ప్రధానంగా మా కోర్సు ఉండేది. పాలియెస్టర్ దారం, వస్త్ర తయారీల గురించి సిద్ధాంతాన్ని బోధించేవారు. అంటే అవెలా చేయాలో మాకు తెలియదు. నూలు యంత్రాలు సైతం సాధారణంగా విద్యుదీకరణ చేసినవి కావు.
- మా ఉపాధ్యాయులంతా యంత్రాల మీద పనిచేయని వైట్‌కాలర్ ఉద్యోగులే ఉండేవారు. మిల్లుల్లో పనిచేసిన అనుభవం ఉన్న బ్లూ కాలర్ స్టాఫ్ (కార్మిక సిబ్బంది) మాకు బోధించేవారు కారు. కాబట్టి ఎలాంటి శిక్షణనూ పొందనివారే మాకు బోధించేవారుగా ఉండేవారు.
- తరగతులు ఇంగ్లిష్ మీడియంలో సాగేవి. మేమెన్నడూ వాస్తవంగా యంత్రాలపై పనిచేయకుండానే మమ్మల్ని పరీక్షించేవారు (మౌఖిక పరీక్ష సహా). మా చుట్టూ ఉన్న వాళ్లు ఎలా పనిచేస్తారో, వారు మరింత సమర్థవంతంగా ఎలా పనిచేయగలుగుతారో తెలుసుకోవాల్సిన అవసరం లేకుండానే మేం వారికి ఆజ్ఞలు జారీ చేయాల్సి ఉంటుందని భావించేవారు.
- అక్కడి విద్యార్థులంతా మధ్యతరగతి వారే. వారిలో చాలామంది ఆసక్తితోగాక మరే అవకాశమూ లేక ఆ కోర్సులో చేరినవారు.
- అందరు విద్యార్థులూ ఆ తర్వాత డిగ్రీ కోర్సులో చేరాలని కోరుకునేవారు. కుటుంబ వ్యాపారాలున్నవారు తప్ప చాలామంది ఆ పనే చేశారు. అంతేగానీ, మాలో ఎవరూ ఫోర్‌మాన్ పనిచేయలేదు. నేను ఆ డిప్లొమా కోర్సు ముగిసిన వెంటనే మా కుటుంబ వ్యాపారమైన పాలియెస్టర్ నేత, బట్టతయారీ పనిలో చేరాను. అయితే అంతా మొదటి నుంచి ప్రారంభించి నేర్చుకోవాల్సి వచ్చింది.

ఆనాటి నా సహచర విద్యార్థుల్లో ఎవరూ ఫ్యాక్టరీలో సమర్థవంతంగా పనిచేసి ఉండే అవకాశమే లేదు. ఎందుకంటే మాకా పనిలో శిక్షణను ఇచ్చిందే లేదు.

ఎమ్ఎస్ విశ్వవిద్యాలయం నుంచి నేను నా డిప్లొమాను సంపాదించగలిగినట్టయితే.. దాన్ని ఫ్రేమ్ కట్టించి నా జీవితంలో రెండేళ్లను నేనెలా పూర్తిగా వృథా చేశాననే దానికి గుర్తుగా ఉంచుకుంటాను. దానికి అంతకు మించిన ప్రయోజనమేమీ లేదు.

(సాక్షి సౌజన్యంతో)

# అమెరికాలో ప్రాథమిక విద్య - ప్రభుత్వ పాఠశాలలు

- **సుహాన** (మినిసోటా)



ఒకప్పుడు అమెరికా రాకముందు ఇక్కడి స్కూళ్ల గురించిన అవగాహన నాకు లేనప్పుడు అమెరికాలో చదువు అంత బాగుండదనీ, మనదేశంలో విద్యావిధానం మంచిదనీ, చాలా గొప్పగా ఉంటుందనీ, అందుకే మన విద్యార్థులు ఉన్నతవిద్యలో రాణించి అమెరికాలో ఉన్నత ఉద్యోగాలలో ఉన్నారనీ.. ఇలా ఏవేవో పొంతనలేని మాటల మధ్య నా ఆలోచనలు గందరగోళంగా ఉండేవి. ఇప్పుడు స్వయంగా పరిశీలించిన తర్వాత చాలా విషయాల్లో స్పష్టత వచ్చింది. విద్యార్థుల తెలివితేటలు, ఆసక్తి, పరిసరాల ప్రభావం, వాతావరణం ఎక్కడైనా వారిపై ప్రభావం చూపుతాయి. అమెరికాలో అద్భుతమైన పరిజ్ఞానం అన్నిరకాల వయసులవారికీ అందుబాటులో ఉండటం విశేషం! అమెరికా దేశంలో ప్రాథమిక విద్యను మూలాలనుంచీ నేర్పడంతోపాటు సమాజానికి ఉపయోగపడే నైపుణ్యాన్ని పిల్లల జీవితాలకు దోహదపడే రీతిలో అందిస్తారు. నాణ్యమైన చదువుతోపాటు వారి పరివర్తనకు సహాయపడగల ప్రణాళికల మీద కూడా ఎక్కువ దృష్టిపెట్టటం జరుగుతుంది. మాధ్యమిక పాఠశాలల్లో విద్యార్థులు అంకగణితం, ఒక్కొక్కసారి బీజగణితంలోని మౌలిక సూత్రాలను నేర్చుకుంటుంటారు. వీటితోపాటు ఇంగ్లిష్ గ్రామర్, ఉచ్ఛారణ, భాషా విశేషాలు మొదలైన అంశాలను పాఠాలతోపాటు నేర్చుకుంటారు. లెక్కలు, సోషల్ స్టడీస్, సైన్స్, డ్రిల్, ఫైనార్ట్స్ వీటిలో బోధనాంశాలకు ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంలోనే సిలబస్ తయారుచేస్తారు. కొన్ని సంవత్సరాలుగా ఇలా రాష్ట్ర స్థాయి అధ్యయన ప్రమాణాలనే అనుసరిస్తున్నారు. స్కూలు మధ్యలో చదువు విడిచిపెట్టిన వారు (డ్రాపవుట్లు), స్కూలు నుంచి పంపివేసినవారు (లెఫ్టవుట్) మాత్రం రాష్ట్ర స్థాయిలో ప్రమాణాలు ఉన్నాయనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్టు ఎక్కడా నమోదవలేదు.

ప్రాథమిక స్కూల్లో అన్నిరకాల సబ్జెక్టులలోని ముఖ్య విషయాలను బోధిస్తారు. డ్రాయింగ్, మ్యూజిక్, జిమ్, లైబ్రరీ తరగతులు తప్ప మిగిలిన రోజువారీ పాఠశాల తరగతుల్లో విద్యార్థులందరూ ఒకే తరగతి గదిలో ఉంటారు. ఈదేశంలో నివసించే పౌరుడి ఇంటి చిరునామా ఆధారంగా విద్యార్థి స్కూలును అక్కడి జిల్లా నిర్ణయిస్తుంది (కేటాయిస్తుంది). అంటే

ఆ స్కూలు ప్రాంతంలో నివసించే పౌరులు వారి పిల్లలకు ఉచిత విద్యను అందించే అక్కడి ప్రభుత్వ పాఠశాలకు పంపాలన్నమాట. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని పాఠ్యాంశాలను ఆ జిల్లాయే నిర్ణయిస్తుంది. ఒక రాష్ట్రానికి సంబంధించిన బోధనా ప్రమాణాలకు అనుగుణంగా తరగతుల పాఠ్యపుస్తకాలను ఆ జిల్లా స్కూలు నిర్ణయించడం జరుగుతుంది. ఇక్కడ తరగతులను 'గ్రేడ్' అంటారు. సోషల్ స్టడీస్ (సాంఘిక శాస్త్రము) సిలబస్‌లో ముఖ్యమైన అంశాలు పేపర్లు తప్పనిసరిగా విద్యార్థులు అర్థం చేసుకోవలసిన విషయాలు. అమెరికా దేశ చరిత్రకు సంబంధించిన అంశాలతోపాటు జాగ్రఫీ (భూగోళ శాస్త్రం) ఆ రాష్ట్రానికి సంబంధించిన కొన్ని విషయాలతోపాటు ఉంటుంది. విజ్ఞానశాస్త్రం (సైన్స్)భాగంలో భౌతికశాస్త్రం (ఫిజిక్స్), రసాయన శాస్త్రం (కెమిస్ట్రీ), జీవశాస్త్రం (జువాలజీ), పర్యావరణ శాస్త్రం (ఎకాలజీ), మనస్తత్వ శాస్త్రం (సైకాలజీ) వంటి అన్ని విషయాలపై చర్చ (డిస్కషన్) ఉంటుంది. విద్యార్థి సమగ్ర వికాసం, అభివృద్ధి ధ్యేయంగా ఎన్నుకున్న పాఠ్యాంశాల ప్రణాళికలోని విషయాలు, మూల్యాంకనం (రాయడం-చదవడం-గణించటం) విద్యావేత్తల మధ్య పెద్ద చర్చనీయాంశంగా ఉంటుంది.

విజ్ఞాన, సాంఘిక శాస్త్రాల బోధన ప్రాథమిక పాఠశాలల్లో ఇప్పటికీ ఆశించినంతగా అభివృద్ధి చెందలేదన్న అసంతృప్తి ఉంది. దీనికి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులే కారణమని భావిస్తారు. వీరికి ఈ అంశాల మీద అవగాహన, తగిన శిక్షణ అంతగా లేదు. ఈ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు మాత్రం.. విద్యార్థులు చదవడానికీ, రాయడానికీ, లెక్కల్లో (గణితం) ప్రావీణ్యత, పరిపూర్ణత సాధించటానికి తాము ఎక్కువగా కృషి చేస్తుండటం వల్ల సోషల్, సైన్స్ సబ్జెక్టులలో అవగాహన పెంచుకునేందుకు, శిక్షణ పొందేందుకు తగిన సమయం లేదని చెబుతుంటారు.

ఇక టీచింగ్ విషయానికొస్తే, ఉపాధ్యాయులకిచ్చే శిక్షణ ముఖ్యంగా విద్యార్థుల మానసిక వికాసం మీద, సిలబస్‌ను తయారుచేయడానికి సంబంధించిన అంశం మీదా శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది. ఉపాధ్యాయుల విద్యార్హతలు, వారి సర్టిఫికెట్ల ప్రమాణాలు రాష్ట్రాలు వేటికవే నిర్ణయిస్తాయి. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు సాధారణంగా విద్యార్థుల మధ్య వ్యత్యాసం (ఒక్కో తరగతి గదిలో విద్యార్థులు 20 నుంచి 30మంది ఉంటారు) గుర్తించి వారి అవసరాలకనుగుణంగా ఉండేలా బోధించే ఏర్పాటు ఉంటుంది. వికలాంగులు, మానసికంగా భిన్నమైన సామర్థ్యమున్నవారు, శారీరకంగా దృఢంగా ఉన్నవారు, వాక్చాతుర్యం ఉన్నవారు ఇలా విద్యార్థుల శక్తిసామర్థ్యాలను బట్టి ప్రత్యేకంగా ఎంపిక చేసిన పిల్లలతో తరగతి గదుల్ని కేటాయిస్తారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఆకట్టుకునే విధంగా బోధనా పద్ధతులను అనుసరిస్తారు. హాస్యపూరిత సంభాషణ ద్వారా, కార్టూన్ ఫిల్మ్‌ల రూపంలో చిత్రీకరించిన ప్రదర్శనల ద్వారానూ బోధిస్తారు.

విద్యార్థుల తెలివితేటలు ఒక దేశానికో, ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో, కులానికో పరిమితం కావు. అలాగే అందరిలోనూ ఒకే రకమైన తెలివితేటలు, శ్రద్ధ, కష్టపడే తత్వం ఉండవు. కొందరు విద్యార్థులు ఉపాధ్యాయుడు బోధించినప్పుడే మెదడులో నిక్షిప్తం చేసుకోగలరు. కొందరు నిరంతర అభ్యాసంతోకానీ గుర్తుంచుకోలేరు. మరికొందరికి సహనంతో ఇంటిదగ్గర కూడా శ్రద్ధ తీసుకుని చెప్పాల్సిన అవసరం ఉంటుంది. టీచింగ్ బాగాలేదనిగానీ, ఆ విద్యార్థికి తెలివిలేదనిగానీ కొట్టిపారేయకుండా ఆ విద్యార్థి మానసిక వికాసతత్వానికి అనుగుణంగా బోధించాలి. ఈ రకంగా ఆడుతూపాడుతూ, దండన లేకుండా, ఎంపిక చేసుకునే స్వేచ్ఛను విద్యార్థులకు, తల్లిదండ్రులకూ కల్పిస్తూ, సృజనాత్మక భావవ్యక్తీకరణకు అవకాశముండేలా అమెరికాలో మూల్యాంకన పద్ధతుల్ని అనుసరిస్తుంటారు.

విద్యను రాజకీయానికి, సమాజానికి కేంద్రబిందువు చేసిన అమెరికాలో ఉన్న పద్ధతుల్ని పాఠశాల స్థాయి నుంచి రూపొందించుకోవటం మనదేశానికి ఇప్పుడు చాలాచాలా కీలకం. పాఠశాల విద్యను బాగు చేయకుండా మన తెలుగు రాష్ట్రాలు, భారతదేశం బాగుపడవు. తల్లిదండ్రులు చదువు మీద ఆసక్తి చూపుతుండటం ఎంతో స్వాగతించాల్సిన అంశం. తమకు తినటానికి సరైన తిండి లేకపోయినా అప్పులు చేసి మరీ పిల్లల్ని చదివిస్తున్నారు. కానీ మంచి చదువు కోసం, పిల్లలకు ఉపయోగపడే, వాళ్లు ఆనందంగా జీవించగలిగే చదువు కోసం మాత్రం ప్రయత్నించటం లేదు. పాలకులు చిటెకలు వేస్తూ ప్రకటనలు జారీచేస్తే విద్యారంగం బాగుపడదు. అందుకు లోతైన ఆలోచన, విద్యావ్యవస్థను గణనీయంగా మెరుగుపరుచుకున్న అమెరికా వంటి దేశాల అనుభవాన్ని మనం తెలుసుకుని మనదేశ పరిస్థితులకనుగుణంగా అన్వయించు కోవాలి. కులం, మతం, ప్రాంతం, భాష అంటూ ఎన్నికల సమయంలో పూనకాలు వచ్చినట్టు ఓట్లు వేసి ఆ మరుసటిరోజు నుంచి దిగిపో, దిగిపో అనటం కాకుండా.. మంచి విద్య, ఆరోగ్యం,

స్థానికంగా ఉండే అభివృద్ధి, సామరస్య వాతావరణం వంటి అంశాల ఆధారంగా ఓటును సక్రమంగా వేయటం ప్రారంభించాలి. అప్పుడు విద్యారంగంలో నిజమైన మార్పు ప్రారంభమవుతుంది.

దండనలేకుండా సృజనాత్మకతని పెంచే చదువు ఉండాలి తప్ప బలవంతంగా బట్టీయం పట్టించే విధానం సరికాదు. ఆడుకోవటానికి స్థలం లేకుండా, ఇరుకుగదుల్లో మొక్కుబడిగా విద్యాబోధన చేసే బదులకు వెళ్లటానికి పిల్లలు ఉత్సాహం చూపరు. వాతావరణం, పరిసరాలు వారిపై తప్పకుండా ప్రభావం చూపుతాయి. మితిమీరిన జనాభాగల దేశాల్లో ప్రావీణ్యత గల విద్యార్థులను తయారుచేయటం కష్టమే. దానికితోడు విద్యాప్రమాణాలు దిగజారిపోవటం వల్ల ప్రభుత్వం వేలకోట్లతో ఫీజులు చెల్లిస్తున్నా ఏదో కాగితం ముక్కలాగా డిగ్రీ చేతికొస్తోంది. నేటి విద్యార్థులు సంపదసృష్టిలో భాగం కావటంతోపాటు రేపటితరానికి ఆదర్శంగా నిలబడాలంటే విద్యావిధానంలో మార్పులు తీసుకురావాలి. ప్రభుత్వం ప్రయివేటీకరణపై కొంత నియంత్రణ విలువలూ పాటిస్తే ప్రభుత్వ పాఠశాలలను గొప్పగా తీర్చిదిద్దవచ్చు. ఎంతోకాలంగా ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజలలో అసంతృప్తి వేగంగా పెరిగిపోతూ వస్తోంది.

దేశప్రగతికి మూలకారకాలైన విద్య, ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపని ప్రభుత్వాలు ప్రజలలో విశ్వాసం కోల్పోయే రోజు రాక తప్పదు. నూటికోకోటికో ఒకరు పేరు ప్రఖ్యాతులు సాధించారని గర్వపడుతుండేవారు మిగిలినవారిలో అత్యధికులు ఎందుకు రాణించలేకపోతున్నారు అనే ఆలోచన చేయటం లేదు. అమెరికా వలసపోయినవారు ఉన్నత పదవులు సాధించినప్పుడు మాత్రం "వాడు మన వాడే, మన ఊరి ఆమే, మన దేశం వాడే" అని కేరింతలు కొడుతున్నాం. ఆ వ్యక్తి అందుకున్న విజయానికి మూలకారణం మాత్రం గుర్తించటం లేదు. ఫీజులే ప్రధానమైన అంశంగా కాకుండా నాణ్యమైన విద్యను అందించేలా ప్రభుత్వ పాఠశాలల్ని మెరుగుపరచాలి. లోక్‌సత్తా వ్యవస్థాపకుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ పదేపదే చెబుతున్నట్టు కులంతో, ధనంతో సంబంధం లేకుండా ప్రతి బిడ్డకూ మంచి విద్య అందుబాటులోకి వచ్చినప్పుడు, మంచి ఆరోగ్యం అందినప్పుడు మాత్రమే మనదేశానికి మేలు జరుగుతుంది. లేదంటే చదువుకోవడం పోయి చదువుకొనుక్కోవడమే కొనసాగుతుంటుంది. డిగ్రీ చదువులు కాగితాలుగానే మిగిలిపోతాయి. ఈ మార్పు రావటానికి తరాలు, యుగాలు అవసరమా? ప్రజాస్వామ్యం కాబట్టి ప్రజలు తల్చుకుంటే ఈ ఒక్కతరంలోనే మార్పును సాధించగలం. వచ్చేతరంవారికి ఇప్పుడున్న సమస్యలేవీ లేకుండా చేసి వాళ్లు మరింత మెరుగైన లక్ష్యాలను సాధించే క్రమంలో కొత్త సమస్యలను పరిష్కరించే వెసులుబాటును కల్పించగలం. ఆ అవకాశం మనకు ఆచరణాత్మకంగా అందుబాటులో ఉంది.

ఇంత నేరసమాన ఆలస్యం జరిగాకైనా ప్రజలు మేలుకోవాలి. మంచి చదువు కోసం ఓటు ద్వారా, మాట ద్వారా ప్రభుత్వాలను, రాజకీయ నేతలను, అధికారులను, పౌరసమాజాన్ని కదిలించాలి. మంచి విద్యను, ఆరోగ్యాన్ని, ప్రభుత్వ కార్యాలయాల్లో సేవల్ని ఒక హక్కుగా సాధించుకోగలిగితే ఇండియాలో స్వావలంబన పెరుగుతుంది. పేదరికం, వివక్ష, అవినీతి తగ్గుతాయి. గత పదేళ్లలో ప్రజలలో కొంత మార్పు వచ్చింది. ఓటు వేసేటప్పుడు సరైన నిర్ణయాలు తీసుకోలేకపోతున్నా, వాస్తవాల్ని పసిగట్టగలుగుతున్నారు. విషయాల్ని అంచనావేయగలుగుతున్నారు. కానీ వ్యవస్థను కదిలించలేమని నిరాశ చెందుతున్నారు. ప్రజలరా! ఎంతో కాలం ఎదురుచూశారు, ఇప్పుడు వాస్తవాలు తెలుసుకుంటూ కూడా నిరాశతో ఓడిపోతున్నారు. ఎంతకాలం ఇలా పాలకులు వేసే తాయిలాలకు, విదిలింపులకు సార్వభౌమాధికారాన్ని తాకట్టుపెడతారు? లేవండి. తీరికలేని ఎన్నో సమస్యలతో సతమతమయ్యే పౌరులారా! పిల్లల విద్య గురించి, భారతదేశ భవిష్యత్తు గురించి ఆలోచించటానికి, సరైన కార్యాచరణతో వ్యవహరించటానికి కొంత సమయం కేటాయించాలి. తప్పదు. ఇదంతా ఎవరి కోసమో కాదు. మీ కోసమే, మీ కుటుంబం కోసమే.

మీ స్వార్థమేమిటో మీరు స్పష్టంగా తెలుసుకుంటే, మనదేశాన్ని బాగుచేయటంలో మీరు ఎందుకు ఉత్సాహంగా, అవగాహనతో భాగస్వాములు కావాలో తేలిగ్గా తెలుసుకోగలుగుతారు. మంచి చదువును అందించే పాఠశాలల గురించి స్థానికంగా చర్చించండి. అలాంటి పాఠశాల ఏర్పాటుకు ఏంచేయాలో ప్రతిపాదించండి. అవగాహన ఉన్నవారితో కలిసి నిర్ణయించండి. అమలుకోసం మార్గాల్ని అన్వేషించండి. భాగస్వాములై పరిష్కారాన్ని సాధించండి. ఈ సమష్టి ప్రయత్నాలు నిలకడగా, ప్రతీ ఎన్నికలో మంచి అభ్యర్థులను, ప్రభుత్వాన్ని ఎన్నుకునే వరకూ కూడా వెళుతుంటే అప్పుడు భారతదేశం ప్రపంచానికే నిరంతర స్ఫూర్తినిచ్చే స్థాయికి చేరుకోగలుగుతుంది. ◘

# పాత జెండాలే తప్ప ఎజెండా లేని ఎన్నికలు

తమిళనాడు తాజా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేయటానికి ముందు ఒకాయన పత్రికలో కాలమ్ రాస్తూ, ఏ పార్టీని, ఏ అభ్యర్థిని చూసినా ఏమున్నది చెప్పుకోవటానికి? అని వాపోయాడు. ఓటు వేయకుండా ఉండలేను, నోటాకు వేయటం ఇష్టం లేదు కాబట్టి తనో చిట్కాని ఎంచుకున్నానని చెప్పాడాయన. ఒకేసారి బోలెడు ఆటవస్తువు లున్నప్పుడు ఏదోకటి ఎంచు కోవటానికి పిల్లలు ఉపయోగించే లాటరీలాంటి పద్ధతినే తాను కూడా ఉపయోగించి ఓటు వేస్తానని తేల్చిచెప్పాడు. కాస్త పెద్దరికపు ఆలోచన ఉందని భావించుకునే తనకు కూడా ఈ అపరిపక్వ ప్రజాస్వామ్యంలోని పిల్ల రాజకీయాలలో పిల్లల తరహాలో ఓటు వేయటం తప్ప మార్గం లేకుండాపోయిందని వాపోయాడాయన. (లోక్‌సత్తా పార్టీ స్పష్టమైన ప్రత్యామ్నాయం ఉన్నా ఓటు వేయలేకపోయారు కాబట్టి తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి ఫిర్యాదులు గొంతు పెగిలి బయటకి రావటం లేదనుకోండి).. మినీ భారత ఎన్నికలుగా దేశంలోని ఐదోవంతు ఓటర్లు పాల్గన్న పంచ (తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, అసోం, పుదుచ్చేరి) అసెంబ్లీ ఎన్నికల సంగ్రామంలో ఎజెండాను చూశాక ఫలితాలపై ఈ కాలమిస్టు మాటలతోనే మొదలుపెట్టాల్సి వస్తోంది.

ఆయా రాష్ట్రాలు ఈవేళ ఎదుర్కొంటున్న మహిళలు, సామాన్యులపై దాడులను అరికట్టలేని అసమర్థ చట్టబద్ధ పాలన, అధ్వాన్న విద్యాప్రమాణాలు, నాసిరకం వైద్యసేవలు, సమర్థులైన సామాన్య యువనాయకత్వలోపం, బలహీన స్థానిక ప్రభుత్వాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి, వ్యవసాయేతర రంగాలలో ఉద్యోగాలు వంటి వేటిపై నిర్దిష్ట పరిష్కారాలు లేకుండానే ఈ ఎన్నికలు ముగిశాయి. ఎన్నికల మేనిఫెస్టోల్లో ఇచ్చిన ఆచరణ సాధ్యంగాని మద్యనిషేధాన్ని, తాయిలాల్ని విప్లవాత్మకమైనవిగా వర్ణించటంలో పార్టీలు, యాజమాన్యం కోసం పనిచేసే మీడియా గొప్ప విజయం సాధించాయి.

ఎన్నికల్లో తాము ఓటు వేస్తే ఒక పార్టీ పెద్ద పార్టీ అవుతుందని గుర్తించకుండా దొంగ డబ్బుతోనైనా పెద్దఎత్తున సంస్థాగత నిర్మాణం, ప్రచారం ఉండే పార్టీకే ఓటు వేయాలని ప్రజలు భావించటం, ఆ సాంప్రదాయ చట్రంలో కూడా ప్రత్యామ్నాయాలు లేకపోవటం, ఒక్క ఓటు తక్కువ వచ్చినా




ఓడిపోతామనే భయంతో డబ్బును, ప్రలోభాలను, తాయిలాల్ని విచ్చలవిడిగా వెదజల్లటం, ప్రభుత్వ కార్యాలయాల ద్వారా ప్రజలకు పనులు చేయించలేక నియోజకవర్గ అభివృద్ధి నిధిని ఓట్ల కొనుగోలు ఫండ్‌గా ఎమ్మెల్యేలు మార్చటం, మితిమీరిన వ్యక్తి ఆరాధన, అవినీతి చర్చనీయాంశం కాకపోవటం, కులం, మతం, స్థానిక గూండాగిరి, వంశపారంపర్య రాజకీయాలు లాంటి ప్రజావ్యతిరేక ధోరణులన్నీ ఈ ఎన్నికల్లో కళ్లకు కట్టాయి.


గొప్ప ద్రవిడ ఉద్యమ వారసత్వం ఉన్న పార్టీలు బరిలో ఉన్నా సాంప్రదాయ డబ్బు రాజకీయంలో కూరుకుపోవటంతో ఈసారి తమిళనాడు ఎన్నికలు మరీ నేలబారు స్థాయిలో జరిగాయి. తెలుగునాట లోక్‌సత్తా దీపస్తంభంలాఅన్నా కొత్త రాజకీయ ఎజెండా విషయంలో రాజీపడకుండా సాంప్రదాయ రాజకీయాలతో తలపడింది కానీ తమిళనాట సూపర్‌స్టార్లు సహా ఎవరూ ఆ సాహసం చేయలేదు. రాష్ట్రంలో పాతుకుపోయిన డీఎంకే, ఏఐఏడీఎంకేల సాంప్రదాయ రాజకీయ చట్రంలోనే, మరిన్ని ఉచితాలు, తాయిలాలతో తలపడేందుకు మూడో ఫ్రంట్ ప్రయత్నించింది. డీఎంకేలాగా వంశపారంపర్య రాజకీయాల పీఎంకే అవకాశవాదాన్ని ప్రజలు ఈసారి ఏమాత్రం విశ్వసించలేదు. గత ఎన్నికల్లో సినీ నటుడు

| తమిళనాడు | | | వాయిదా 2 | |
|---|---|---|---|---|
| పార్టీ | సీట్లు | | ఓట్ల శాతం | |
| అన్నాడీఎంకే | 134 | –16 | 40.8 | +2.4 |
| డీఎంకే } | 89 | +66 | 31.6 | +9.3 |
| కాంగ్రెస్ } | 8 | +3 | 6.4 | –2.9 |
| ఇతరులు | 1 | –55 | 21.2 | –8.8 |
| **పశ్చిమ బెంగాల్** | | | | |
| తృణమూల్ | 211 | +27 | 44.9 | +6.0 |
| లెఫ్ట్ } | 32 | –2 | 26.6 | –13.6 |
| కాంగ్రెస్ } | 44 | +2 | 12.3 | +3.3 |
| బీజేపీ | 3 | +3 | 10.2 | +6.2 |
| ఇతరులు | 4 | –2 | 6.0 | –1.9 |
| **కేరళ** | | | | |
| ఎల్‌డీఎఫ్ | 91 | +24 | 39.9 | –5.16 |
| యూడీఎఫ్ | 47 | –26 | 38.0 | –8.3 |
| బీజేపీ | 1 | +1 | 10.5 | +4.5 |
| ఇతరులు | 1 | +1 | 11.6 | –8.96 |
| **అసోం** | | | | |
| బీజేపీ } | 60 | +55 | 29.5 | +18.1 |
| ఏజీపీ } | 14 | +4 | 8.1 | –8.1 |
| బీపీఎఫ్ } | 12 | 0 | 3.9 | 2.2 |
| కాంగ్రెస్ | 26 | –52 | 31.0 | –8.3 |
| ఏఐయూడీఎఫ్ | 13 | –5 | 13.0 | +0.5 |
| ఇతరులు | 1 | –2 | 14.5 | 0 |
| **పుదుచ్చేరి** | కాంగ్రెస్+ 17; విపక్షాలు 13 | | | |

విజయకాంత్‌కు ప్రజలు గౌరవప్రదమైన అవకాశాన్నిచ్చినా కనీసం అసెంబ్లీకి కూడా వెళ్లకుండా అభాసుపాలయ్యాడు.

కుటుంబ రాజకీయాలతో 2జీ కుంభకోణంలో కూరుకుపోయిన డీఎంకే (ఈ కుంభకోణంపై పోరాడి సుప్రీంకోర్టుతో 2జీ అక్రమ లైసెన్సుల్ని రద్దు చేయించి స్పెక్ట్రమ్, బొగ్గు గనులు సహా ప్రకృతి వనరులన్నింటికీ బహిరంగ వేలం నిర్వహించేలా చేసి దేశానికి రూ.లక్షల కోట్ల ఆదాయాన్ని సమకూర్చటంలో లోక్‌సత్తాయే కీలకపాత్ర పోషించిన సంగతి తెలిసిందే) కురువృద్ధుడు కరుణానిధి ఈ ఎన్నికలలో క్రియాశీల పాత్రే పోషించినా తొలితరంనాటి లక్ష్యాల గురించి ఎక్కడా ప్రస్తావించే ప్రయత్నమే చేయలేదు. ఇక ముఖ్యమంత్రిగా ఎన్నికల బరిలో దిగిన జయలలిత సంగతి సరేసరి. అవినీతి కేసులో ఆమె విడుదల పట్ల సందేహాలున్నా రాజకీయాల పట్ల ఉన్న జుగుప్సాకర భావం వల్ల ప్రజలు న్యాయవ్యవస్థ పట్ల ఇంకా సంయమనాన్ని పాటిస్తున్నారు. ఇలా ఒక భావజాల శూన్యత మధ్యే, కేవలం అధికారమే లక్ష్యంగా, సొంత ఎస్టేట్‌లుగా, కుటుంబ ఆస్తిగా మారిన పార్టీల మధ్యే తమిళనాట ఈ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. కులాంతర వివాహం చేసుకున్నాడని ఒక దళిత యువకుడిని అమానుషంగా హత్య చేస్తే, ఆధిపత్య దళితేతరుల ఓట్లకు ఎక్కడ గండిపడుతుందోనన్న భయంతో కనీసం పరామర్శించను కూడా లేదు ఒకప్పుడు కుల వ్యతిరేక పోరాటాలు చేసిన ఈ పార్టీలు. ప్రజల ఎదుగుదలకు ఉపయోగపడకుండా చాలా సందర్భాల్లో రీసేల్ మార్కెట్‌లోకి వెళుతున్న ఉచితాలు, రుణమాఫీలు, ఆచరణసాధ్యంగానీ మద్యనిషేధం వంటి వాటిని పక్కనపెడతాం.. కనీసం ప్రభుత్వం చేయాల్సిన మొట్టమొదటి బాధ్యతయిన చట్టబద్ధ పాలననే సక్రమంగా నెరవేర్చే చిత్తశుద్ధి ద్రవిడ పార్టీలలో లేదని ఈ ఎన్నికల్లో బైటపడింది.

ఇక జయలలితలాగానే పురుషాధిక్యతను తట్టుకుని నిలబడే క్రమంలో నియంతృత్వాన్ని అలవర్చుకున్న మమతా బెనర్జీ నేతృత్వంలో ఉన్న పశ్చిమ బెంగాల్‌లో తమిళనాడులోలా ఉచితాలు లేవుగానీ గత వామపక్ష గూండాగిరిని, అరాచకత్వాన్ని, అణచివేతను పుణికిపుచ్చుకున్న మమత పాలనలో నచ్చినవారికి ఓటు వేయటం కూడా కష్టమనే పరిస్థితి నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభమైంది. పార్టీ నిర్మాణంలో, పోల్ మేనేజ్‌మెంట్‌లో సీపీఎంను అనుకరిస్తూ, పాలనలో వామపక్ష ధోరణులకు భిన్నంగా కులాలను ప్రోత్సహిస్తూ సంక్షేమ పథకాలను అమలుచేస్తూ పాత బీహార్ నమూనాలో సాగుతున్న అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)కు గ్రామీణ బెంగాల్ గట్టి ఆదరణ ఏర్పడింది. ఎప్పుడో చేసిన ఓ భూపంపిణీ కార్యక్రమం తప్ప ప్రజలకు నాణ్యమైన విద్య, ఆరోగ్యం, ప్రభుత్వోద్యోగుల నుంచి వేధింపులు లేని సేవలు, ఆదాయాన్ని పెంచే ఉపాధి వంటివి అందించటంలో పూర్తిగా విఫలమై ప్రజాస్వామ్యం స్థానంలో పార్టీస్వామ్యాన్ని నెలకొల్పిన సీపీఎం భయానక జ్ఞాపకాలు ఇంకా చెరిగిపోకపోవటంతో ఎటువంటి సంశయమూ లేకుండా యువత, మహిళలు మమతకనాయకత్వానికి మద్దతు పలికారు. పైగా అక్కడ




అధికార పార్టీకి దీర్ఘకాలం మరో అవకాశం ఇచ్చిన ఆనవాయితీ ఉంది. ఎన్నికల్లో సీపీఎంతో కాంగ్రెస్ అసంబద్ధ పొత్తు బీజేపీకి భవిష్యత్తులో లాభించవచ్చు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో టీఎంసీతో ఎన్డీయే కలిసివెళ్లే అవకాశం లభించవచ్చు. ఇక అసోంలో కాంగ్రెస్ వైఫల్యం, అవకాశవాద సమీకరణలు, వ్యతిరేక ఓటు బీజేపీకి లాభించాయి. తమిళనాడు తరహాలో డబ్బు ప్రభావం లేకపోవటంతో పాటు కాంగ్రెస్ నేతృత్వంలోని అధికార యూడీఎఫ్ ఎన్నికలకు ముందు అవినీతి, అనైతిక ఆరోపణలలో కూరుకుపోవటంతో కేరళలో వ్యతిరేక ఓటు వామపక్ష కూటమికి గరిష్టంగా లాభం చేకూర్చింది.

**సంస్కరణలు లేకపోతే ఇక జాతీయ పార్టీలు కనుమరుగే**

గుడ్డిలో మెల్ల లెక్కన గెలిచిన పార్టీలపరంగా చూస్తే, బీజేపీకి ఈ ఎన్నికల్లో చెప్పుకోదగ్గ లాభం చేకూరింది. ప్రత్యర్థి జాతీయ పార్టీ కాంగ్రెస్ కోసుకుపోతున్నంత వేగంగా బీజేపీ విస్తరించలేకపోయినా అసోంలో సాధించిన గెలుపు, కేరళ, పశ్చిమ బెంగాల్‌లో పెంచుకున్న ఓట్లు తక్కువేమీ కాదు. ఐదు చోట్లా గెలవగలిగే కాంబినేషన్‌లో ఉండి కూడా కాంగ్రెస్ పుదుచ్చేరికే పరిమితమైంది. పశ్చిమ బెంగాల్‌లో ఘోరంగా ఓడినా కేరళలో పెద్ద మెజారిటీతో గెలవటం సీపీఎంకు కొంత ఉపశమనంతో అంతర్మథనం చేసుకునే అవకాశాన్నిస్తుంది. తృణమూల్ కాంగ్రెస్, ఏఐఏడీఎంకేల గెలుపు ప్రాంతీయ పార్టీల ప్రభావాన్ని స్పష్టంగా చాటింది.

ఇదేసమయంలో, భారత్‌లాంటి సువిశాల సంక్లిష్ట దేశంలో అధికార వికేంద్రీకరణ చేయకుండా కేంద్రీకృత పాలన చేసిన పాపానికి జాతీయ పార్టీలు మూల్యం చెల్లిస్తున్న క్రమానికి కూడా ఈ ఎన్నికల ఫలితాలు అద్దం పడతాయి. కేవలం కాంగ్రెస్ ప్రత్యర్థిగా ఉన్న చోట మాత్రమే బీజేపీకి అధికారం దక్కింది. ఏకైక జాతీయ పార్టీ అనిపించుకునే స్థాయికి బీజేపీ ఎదుగుతున్నా ప్రాంతీయ పార్టీల ప్రాబల్యాన్ని అధిగమించటం ఆ పార్టీకి ముందుముందు పెనుసవాలుగానే ఉంటుంది. కాంగ్రెస్‌తోపాటు లసుగులున్న ప్రాంతీయ పార్టీలను బలహీనపరుస్తూ నెగ్గుకురావటం బీజేపీకి కత్తి మీద సామే. స్థానిక అవసరాలకు, నాయకత్వానికి పెద్దపీట వేసిన అసోం విన్నింగ్ ఫార్ములానే బీజేపీకి రాబోయే కాలంలో అన్నిచోట్లా ప్రయోగించాల్సి రావచ్చు.

జాతీయ పార్టీలు ప్రాబల్యాన్ని కోల్పోతుండటం, ప్రాంతీయ పార్టీల అండతోనే గట్టెక్కటం కొన్నేళ్లక్రితమే మొదలైనా ఇటీవల ఊపందుకుంది. అవినీతి, అసమర్థ, కుటుంబ రాజకీయాలలో కూరుకుపోయిన కాంగ్రెస్ ఈ క్రమంలో పూర్తిగా అంతరించిపోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటుండగా, పాత తప్పిదాలు కొన్నిటినయినా వేగంగా దిద్దుకుంటూ కాంగ్రెస్ వైఫల్యాన్ని, ప్రాంతీయ శక్తుల అండదండల్ని సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ పెద్ద జాతీయపార్టీగా బీజేపీ అవతరిస్తోంది. జాతీయ పార్టీలు మేలుకొని పెరుగుతున్న ప్రజల ఆకాంక్షలకనుగుణంగా అధికారాన్ని వికేంద్రీకరించి స్థానిక యువతకు నాయకత్వాలు అందించేందుకు వేగంగా తమ విధానాల్ని, పార్టీల్ని సంస్కరించుకోకపోతే, స్వయంప్రక్షాళన చేసుకోకపోతే, అందరినీ కలుపుకుపోయేలా వ్యవహరించకపోతే క్రమంగా అంతరించిపోతాయనటంలో సందేహం లేదు. ఈవేళ

(తరువాయి 23వ పేజీలో)

# దిద్దుబాటుకు సిద్ధపడతారా?

- శేఖర్ గుప్తా




ఇటీవలి ఎన్నికలు బీజేపీ, కాంగ్రెస్‌ల మధ్య ఉన్న కీలకమైన తేడాను నొక్కిచెప్పాయి. ఒక పార్టీ చేసిన తప్పుల నుంచి నేర్చుకోడానికి సిద్ధపడేదైతే, మరొక పార్టీ తన విజయాల నుంచి సైతం నేర్చుకోడానికి ఇష్టపడని బాపతు. బీహార్‌లో బీజేపీ, ఆ రాష్ట్రానికి నాయకత్వశక్తిగా ఓటర్లకు కనిపించడానికి ప్రయత్నించలేదు. పైగా దాని ప్రచారం మరీ చీల్చిచెండాడేట్లుగా, విభజనాత్మకంగా సాగింది. అసోంలో అది ఆ రెండు ధోరణులనూ వదిలేసింది. ఆ రాష్ట్రంలో ఆ పార్టీకి సొంత స్థానిక నేతలు ఉండటమే కాదు, ఓటర్లలో దాదాపు 34శాతం ముస్లింలు. కాబట్టి దూకుడుగా మతపరమైన కేంద్రీకరణ కోసం తహతహలాడకుండా అది నిగ్రహం చూపింది. బీజేపీ, బీహార్‌లోని తన ప్రత్యర్థుల కలిసికట్టుగా పెద్ద కూటమిని ఏర్పరచాలనే విషయాన్ని నేర్చుకుంది. ఒకే ఓటు బ్యాంకు కోసం తమతో పోటీపడే వారితో సైతం కలవడానికి సిద్ధపడింది (ఏజీపీతో వలే).

మరోవంక కాంగ్రెస్.. బద్రుద్దీన్ అజ్మల్‌తో కూటమిని నిర్మించడానికి నితీష్ కుమార్ చేసిన ప్రయత్నాలను తిరస్కరించింది. కూటములు పరస్పర అనుబంధంపై ఆధారపడి పనిచేసేవనీ, అలా అని గణాంకాలను తోసిపుచ్చలేమని మనకు తెలుసు. ఈ వారం వెలువడ్డ ఫలితాలలో సైతం కాంగ్రెస్‌కు, అజ్మల్ ఏఐయూడీఎఫ్‌కు వచ్చిన మొత్తం ఓట్లు, బీజేపీ కూటమికి వచ్చినవాటి కంటే ఎక్కువ! ఫలితం దిగ్భ్రాంతికరమైన బీజేపీ విజయం. దీంతో బీహార్‌లో కోల్పోయిన రాజకీయ ప్రతిష్టను అది గణనీయంగా పునరుద్ధరించుకోగలిగింది.

**మారగలమని నిరూపించుకున్నారు**

కేరళలో బీజేపీ, మమతా బెనర్జీ మార్గాన్ని అనుసరించినట్టనిపిస్తోంది. అక్కడ అది వామపక్షాలకు ప్రధాన భావజాల ప్రత్యర్థి కావాలని ప్రయత్నించింది. ఒక దశాబ్దికిపైగా బెంగాల్‌లో కాంగ్రెస్ మృదువైన వామపక్ష భావజాలానికి అంటిపెట్టుకుని ఉండగా.. మమత వామపక్షాలతో పోరాడారు. తరచుగా అవి హింసాత్మక వీధిపోరాటాలుగా సైతం సాగాయి. పెరుగుతున్న వామపక్ష వ్యతిరేక జనాభా కాంగ్రెస్‌ను కాక ఆమెనే ప్రత్యామ్నాయంగా చూసింది. కేరళలో కాంగ్రెస్ నాయకత్వం వామపక్ష సానుభూతిదారుగా (పింకో-లెఫ్ట్) కొనసాగుతుంటే.. బీజేపీ/ఆర్ఎస్ఎస్ వామపక్షాలకు నిజమైన ప్రత్యర్థిగా ఎదుగుతోంది.

ఈ ఎన్నికల్లో ఆ రాష్ట్రాల్లో బీజేపీ ప్రచారం అంతా సరైనదిశకు మళ్లుతున్నదిగా స్పష్టంగానే కనిపించింది. అధికారంలో ఉన్న ప్రభుత్వాల పట్ల ప్రధాని కటువైన విమర్శలు చేశారు. కానీ అంతకంటే ముఖ్యమైన విభజనాత్మక స్వరాన్ని దూరంగా ఉంచారు. ఇక అసోంలో పాకిస్తాన్, గో సంరక్షణలను ప్రస్తావించకపోవటమే కాదు, ముస్లిం వ్యతిరేకతను సైతం ప్రదర్శించలేదు. ''చట్టవిరుద్ధ

బంగ్లాదేశీయులు" ఉండటాన్ని రాజకీయ సమస్యగా చేసినా, ఎవరినీ బయటకు గెంటేస్తామనే బెదిరింపులు లేవు. ఇప్పటికే వచ్చి స్థిరపడ్డవారిని తిరిగి వెనక్కిపంపేయడమనే యోచన ఆచరణ సాధ్యంకానిదని ఆ పార్టీ రాష్ట్ర నేతలు ప్రత్యేకించి హేమంత బిశ్వశర్మ దృఢంగా చెప్పారు.

పశ్చిమ బెంగాల్ నుంచి అసోం, కేరళల వరకు పార్టీ స్థానిక, జాతీయ నేతలంతా ఏం తింటారనేది వ్యక్తిగత ఎంపికకు సంబంధించిన వ్యవహారమని చెబుతూ 'గోమాంస' పరీక్షలో నెగ్గారు. ఆసక్తికరంగా, ఒక చట్టం ప్రకారం గోవధ సాంకేతికంగా చట్టవిరుద్ధమైనదిగా ఉన్న అసోంలో సైతం ఆ పార్టీ ఇదే పంథాను అనుసరించింది. క్రోడీకరించి చెప్పాలంటే ఈ ఎన్నికలు బీజేపీకి మారగలిగే శక్తీ, తిరిగి తనను తాను మలుచుకోగలిగే సామర్థ్యం ఉన్నాయని తెలిపాయి. భావజాలపరమైన మూర్ఖత్వానికి (ఈ వ్యక్తీకరణను ప్రయోగిస్తున్నందుకు మన్నించాలి) బదులుగా రాజకీయ ఫలిత ప్రయోజనవాదాన్ని తాను అనుసరించగలనని బీజేపీ నిరూపించుకుంది. ఇదే వాస్తవికవాద దృష్టి పరిపాలన పట్ల బీజేపీ వైఖరిలో కూడా ప్రతిఫలిస్తుందా? అనేదే ఇప్పుడు ముందున్న ప్రశ్న.

కాంగ్రెస్ ఇంకా ముప్పుగా కనిపిస్తున్నంత వరకు బీజేపీ పార్లమెంటులోనూ, పరిపాలనలోనూ సంఘర్షణాత్మక వైఖరిని అవలంబించడం అర్థం చేసుకోగలిగినదే. 'కాంగ్రెస్ ముక్త భారత్' అనే దాని లక్ష్యం ఇప్పుడు చాలావరకు నెరవేరింది. కాంగ్రెస్‌తోనూ, దాన్ని శాసించే కుటుంబంతోనూ ఇంతవరకు అనుసరించిన సంఘర్షణను ఇంకా అదే స్థాయిలో కొనసాగించడం కోసం బీజేపీ మూల్యం చెల్లించనుందా? లేక వాళ్లను కొంతకాలం పాటు విస్మరించడమే మంచిదని అది అనుకుంటున్నదా? ప్రశాంత్ కిషోర్ (రాహుల్‌కు సలహాలిస్తున్నారంటున్న నితీష్ సన్నిహితుడు) ఉన్నా లేకున్నా ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ దానికి పెద్దసవాలును ఇచ్చేదేమీ కాదు. కాకపోతే పంజాబ్‌లో బీజేపీ ఆప్‌కు తలగ్గాల్సి రావొచ్చు.

**విజయంతో లభించిన విరామం**

కాంగ్రెస్ తన ఓట్ల వాటాను వేగంగా కోల్పోతుండగా, దాదాపు వాటిలో ఏవీ బీజేపీ/ఎన్డీయేకు చేరకపోవడం 2014 పూర్వ జాతీయ రాజకీయాల్లోని కీలక వాస్తవం. కాంగ్రెస్ కోల్పోతున్న ఓట్లలో చాలావరకు కాంగ్రెస్‌లాగా పేదరికవాద భాషలో మాట్లాడే శక్తివంతమైన స్థానిక పార్టీలు (ఆప్ సహా) చేజిక్కించుకోవడం జరుగుతుండేది. మరోవిధంగా చెప్పాలంటే, కాంగ్రెస్ అవసానదశ క్షీణతలో ఉన్నా.. దాని ఓటు బ్యాంకు మాత్రం చెక్కుచెదరకుండా ఉన్నదని అర్థం. ఇతర పార్టీలు దాన్ని తీసుకుంటున్నాయంతే. అదే పనిగా కాంగ్రెస్‌పైనే దృష్టి కేంద్రీకరించడం వల్ల అధికార పార్టీ.. ఇందిరాగాంధీ కుటుంబాన్ని గుడ్డిగా వ్యతిరేకిస్తూ రాజకీయ వాస్తవాలను విస్మరిస్తుండవచ్చు.

మోదీ పదవీకాలంలో రెండో సగభాగం మొదలుకావడానికి కొద్దిగా ముందు జరిగిన ఈ ఎన్నికలు బీజేపీకి చెప్పుకోదగిన విరామాన్ని కల్పిస్తాయి. తదుపరి జరగాల్సిన శాసనసభ ఎన్నికలు ఇంకా ఒక ఏడాది దూరంలో ఉన్నాయి. మోదీ ప్రభుత్వం ఈ విరామాన్ని తన పరిపాలనను చక్కదిద్దుకోడానికి, పరిపాలనకు సంబంధించి వెనకబడిపోయిన పలు అంశాలపై దృష్టిని కేంద్రీకరించడానికి ఉపయోగించుకోవాలి. మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించడం, తమ ప్రభుత్వంలోని కొన్ని శాఖలు పూర్తిగా సక్రమంగా పనిచేయడంలేదని అంగీకరించడంతో ముడిపడినది కావడం వల్లనేమో.. ఆ అవసరాన్ని గుర్తుచేయడాన్ని మోదీ ఇష్టపడరు. పైగా ఆయన ఒత్తిడికిలోనై అలాంటి పనులు చేయడానికి అసలే ఇష్టపడరు. అందువలన ఆయన బలంగా ఉన్న ఈ సమయం వదులుకోకూడనిది.

రెండు ప్రధాన కారణాల వల్ల మోదీ 2014 ఎన్నికల్లో ఘనవిజయం సాధించారు. ఒకటి, క్రియాశీలకంగా లేని ప్రధానితో కూడిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు విసిగిపోయి ఉండటం, రెండవది, ముఖ్యమైనది మోదీ వాగ్దానం చేసిన పరిపాలనాపరమైన సమర్థత కల్పించిన ఆశ. 2019లో కూడా ఇదే కారణాల వల్ల తిరిగి గెలవగలమని ఆయన ఆశించలేరు. కాంగ్రెస్ అంతుచూసేశారు కాబట్టి వాటిలో ఒకటి లేకుండా పోయింది. రేపు ఆయన ఓటర్ల ముందుంచాల్సిన తన సంక్షిప్త పరిచయంలో వాగ్దానాల కంటే సాధించినవాటి గురించి ఎక్కువగా చెప్పుకోవడం అవసరం అవుతుంది. సంస్కరణల పూర్వభారతంలో భావజాలేతరమైన "నేను ఎవరికీ ఏ బాధ్యత వహించాల్సింది లేదు" అనే ధోరణి ఓటర్లలో పెరిగింది. ఇది రాజకీయవేత్తలకు ఓటర్లతో ఉండే అనుబంధాన్ని మునుపెన్నడూ ఎరుగనిరీతిలో పరివర్తనాత్మకమైనదిగా మార్చింది. దాన్ని గుర్తించకపోవడం లేదా దాన్ని ఖండించకపోవడం ఫ్యాషన్‌గా మారింది. ఏదేమైనా ఓటర్ల గుడ్డి

విధేయత అనే రోజులు చెల్లిపోయాయి. నువ్వు నాకేమైనా చేశావా? దీనివల్ల నాకు ఒరిగేదేమిటి? వంటి ప్రశ్నలే ఓటర్లు అడిగేది. ఒకవంక "కేవలం నేను, నేను మాత్రమే, మరెవరితో సంబంధంలేని నేను" అనే యువతరం పెరుగుతోంది. మరోవంక రాజ్యాంగమే నిజమైన అధికారమని, వామపక్ష లేదా మితవాద భావజాల వ్యాప్తిపై అది బలమైన పరిమితులను విధించగలదనే గుర్తింపు మెల్లగా పెరుగుతోంది.

**అంతఃశోధన అవసరం**

కాంగ్రెస్ తన వైఫల్యాలపై అంతఃశోధన జరుపుకుంటుందా లేదా అనేది ఇకనెంత మాత్రమూ మోదీ పట్టించుకోవాల్సినది కాదు. అందుకు బదులుగా తన ప్రభుత్వం ఇంతవరకు ఎంత బాగా పనిచేసింది? అనే విషయమై ఆయన అంతఃశోధన చేసుకోవాలి. పార్లమెంటులోని నిరంతర సంఘర్షణ ఉపయోగకరమైనదేనా? ఇప్పుడు తానూ, తన పార్టీ సురక్షితంగా ఉన్నా, మరింత బలీయంగా మారుతున్నా.. ఇంత ప్రతికూలాత్మకత తమను ఆవరించి ఉండటం ఇంకా అవసరమేనా? సంఘర్షణాత్మక రాజకీయాలు వ్యసనంలాంటి మత్తును కలిగించేవి. కానీ అందుకోసం ఇకనెంత మాత్రమూ చెల్లించలేని మూల్యాన్ని చెల్లించుకోవాల్సి ఉంటుంది.

బడ్జెట్ సమావేశాల ఆఖరు రోజున ఆర్థిక మంత్రి అరుణ జైట్లీ శాసన, పరిపాలనా వ్యవస్థలను న్యాయవ్యవస్థ "దెబ్బతీస్తోంది" అంటూ శక్తివంతమైన ఉపన్యాసం చేశారు. వాస్తవాలకు సంబంధించి ఆయన సరిగ్గానే మాట్లాడారని అత్యంత అణకువతోనూ, భీతితోనూ విన్నవించుకుంటున్నాను. ఐపీఎల్ మ్యాచ్‌లను మార్చడం, బీసీసీఐ పరిధిని పునర్నిర్వచించడం, కరువు సహాయ చర్యలు చేపట్టమని ప్రభుత్వాన్ని "ఆదేశించడం" లేదా దీనిమీదో లేక దానిమీదో చట్టం చేయమని చెప్పడం ప్రారంభించడం ద్వారా న్యాయవ్యవస్థ.. సున్నితమైన అధికారాల పంపిణీ కోసం రాజ్యాంగం చేసిన ఏర్పాటును అస్థిరపరుస్తోంది. కానీ వాస్తవాలకు సంబంధించి జైట్లీ చెప్పింది సరైనదేగానీ, కోర్టులు ఎందుకు ఇలా శాసన, పరిపాలనా వ్యవస్థల్లోకి చొరబడక తప్పడం లేదు? అవి ఎందుకు అలా ఉబలాటపడాల్సి వస్తోంది? ఇంకా అవి ఆ పని ఎలా చేయగలుగుతున్నాయి? అని ఆయనా, ఆయన ప్రభుత్వమూ ఆలోచించాలి. బలహీనమైన, రాజకీయ ప్రతిష్టలేని, విశ్వసనీయత లేని యూపీయే-2 హయాంలో న్యాయవ్యవస్థ, కార్యకర్తలు ఆ శూన్యంలోకి ప్రవేశించారు. ఇంకా ఆ ఖాళీ అలాగే మిగిలి ఉందంటే అందుకు కారణం.. యూపీయేకున్న బలహీనతలు లేకున్నా ఈ ప్రభుత్వం సంఘర్షణల్లో తన రాజకీయ ప్రతిష్టను ఖర్చుపెట్టేయడమే. ఉత్తరప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్‌లు అందుకు మంచి ఉదాహరణలు. ఈ ఎన్నికల వల్ల లభించిన విరామాన్ని, తిరిగి నెలకొన్న ఆత్మవిశ్వాసాన్ని అది తన దిశను సరిదిద్దుకోడానికి ఉపయోగించుకుని నిరంతర పోరాటం నుంచి దూరంగా జరిగి పార్లమెంటుపైనా, పరిపాలనపైనా దృష్టిని కేంద్రీకరించాలి.

(సాక్షి సౌజన్యంతో) ◘

---

**(20వ పేజీ తరువాయి)**

**పాత జెండాలే తప్ప ఎజెండా లేని ఎన్నికలు**

కాంగ్రెస్‌కు, సీపీఎంకు జరుగుతున్నది రేపు బీజేపీకి కూడా జరగొచ్చు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలలో బీజేపీ గెలుపు అంత తేలిక కాదు. మోదీ నాయకత్వ పరిణతిని సాధించాలంటే దక్షిణాది నాయకత్వంతో, ప్రజలతో సాన్నిహిత్యాన్ని పెంచుకోవటం, పాలనలో వారి భాగస్వామ్యాన్ని పెంచటం అవసరం. జాతీయ పార్టీలు అంతరించిపోవటం భారత్‌కు మంచిదికాదని కళ్ల ముందు జరుగుతున్న సిరియా, ఇరాక్ వంటి మారణహోమాలు హెచ్చరిస్తున్న నేపథ్యంలో ఆ పార్టీలు మేలుకుంటాయని ఆశిద్దాం.


ఆధునిక కాలంలో ప్రభుత్వాలు చేయాల్సిన పనులపై చర్చ లేకుండా వయోవృద్ధులు, వారి కుటుంబాలు తప్ప దిక్కులేదన్నట్టు ఇలా మొక్కుబడిగా ఎన్నికలు జరగటాన్ని యువత తీవ్రంగా పరిగణించాలి.

సమర్థత, నిబద్ధత ఉన్న సామాన్య యువతకు రాజకీయాలలో అవకాశాలు లభించటం, ప్రజలు తలెత్తుకుని బతికే విద్య, ఆరోగ్యం, స్థానిక సాధికారత, సర్వీస్ గ్యారంటీ వంటి ఎజెండా ఎన్నికల ప్రచారాంశాలు కావటం, డబ్బు, నేరగాళ్ళ, కుల, మతాల ప్రభావాన్ని తగ్గించటం కోసం.. ముఖ్యమంత్రులను ప్రత్యక్షంగా ఎన్నుకోవటం, రాష్ట్రాలకు స్వయంప్రతిపత్తి, దామాషా పద్ధతి సహా ఎన్నికల, పాలనా, రాజకీయ సంస్కరణలు ఎంతో అవసరమని ఈ ఎన్నికలు మరోమారు స్పష్టంగా రుజువు చేశాయి. ఆచరణ సాధ్యమైన ఈ లక్ష్యాల కోసం కేంద్రంలో, రాష్ట్రాలలో ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు, ప్రజాభిప్రాయాన్ని మలిచేందుకు ఆలోచనాపరులు, పౌరసమాజం, ప్రజాస్వామ్యవాదులు రాజీలేని పోరాటం చేయాలి. ◘

# ఓట్ల వేటలో విసిరే వల 'ఉచితం'

- ఏపీవీ ప్రసాద్





*ప్రస్తుతం ఎన్నికల ప్రణాళికల రూపకల్పనకు విధివిధానాలను నిర్దేశించే చట్టమేదీ లేనందువల్ల సముచిత మార్గదర్శక సూత్రాలను రూపొందించాల్సిందిగా ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఎన్నికల ప్రణాళికలను రూపొందించటం రాజకీయ పార్టీల హక్కు అందులో జోక్యం చేసుకోకూడదని ఎన్నికల సంఘం ఒప్పుకుంటూనే, 'రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు మార్గదర్శకత్వం కోసం ఆదర్శ ప్రవర్తన నియమావళి'ని రూపొందించింది. అందులోని సూత్రాలు ఇలా ఉన్నాయి- ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అవినీతి కార్యకలాపంగా పరిగణించలేం. కానీ, ఏ రకమైన ఉచిత కానుకలైనా ప్రజలందరినీ ప్రభావితం చేస్తాయి.*

సినిమాల్లో హీరో హీరోయిన్లు రాబిన్‌హుడ్ ఫక్కీలో పేదలకు వస్త్రాలు పంచటం, నగదు కానుకలు ఇవ్వటం సర్వసాధారణం. సినీ నేపథ్యం నుంచి పుట్టిన ద్రావిడ పార్టీలూ ఎన్నికల్లో గెలవటానికి అదే పని చేస్తున్నాయి. ఓటర్లపై కానుకల వాన కురిపిస్తూ కళకు, జీవితానికీ భేదాన్ని చెరిపేస్తున్నాయి. ఈ విషయంలో డీఎంకే, ఏఐఏడీఎంకే మొదలుకుని భారతీయ జనతా పార్టీ వరకూ ఎవరూ తక్కువ తినలేదు. ఉచిత వరాల జాడ్యం బీహార్, ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రాలకూ పాకింది. ఇతర రాష్ట్రాల్లో పార్టీలు ఎన్నికల్లో గెలిచాక తమ వాగ్దానాలను తుంగలో తొక్కిన సందర్భాలు ఉన్నా, తమిళ పార్టీలు మాత్రం చేసిన బాసలను తూచ తప్పకుండా నెరవేరుస్తున్నాయి. రంగుల టీవీలు, మిక్సీలు, గ్రైండర్లు, ఫ్యాన్లు పంచి ఆడిన మాట తప్పేది లేదని నిరూపించుకున్నాయి. తాజా విధానసభ ఎన్నికల్లో తమిళ పార్టీలు కురిపించిన వరాల జడివానను చూసి దేశమంతా నివ్వెరపోయింది.

## ఎన్నికల తంత్రం

రేషన్ కార్డు ఉన్నవారందరికీ మొబైల్ ఫోన్ ఇస్తామని ఏఐఏడిఎంకే ప్రకటిస్తే, డీఎంకే 'స్మార్ట్ ఫోన్' ఇస్తామని వివరంగా చెప్పింది. విద్యారుణాలను రద్దు చేస్తామని కరుణానిధి అంటే, రైతు రుణాలను మాఫీ చేస్తామని జయలలిత భరోసా ఇచ్చారు. ఒకే దఫాలో మద్యనిషేధం విధిస్తామని కరుణానిధి ప్రకటిస్తే, ఆ పని దశలవారీగా చేస్తానని జయలలిత

వివరించారు. స్కూటర్లు, మోపెడ్లు కొనుక్కోవడానికి మహిళలకు 50శాతం రాయితీ, తొమ్మిది నెలల ప్రసూతి సెలవు, బంగారం ఇస్తానని కూడా హామీ ఇచ్చారు. 'అమ్మ' జయలలిత చలవతో ఈ ఏడాది ఫిబ్రవరి 24 నుంచి వృద్ధులు ప్రభుత్వ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించగలుగుతున్నారు. అమ్మ తాగునీటి పథకం కింద చెన్నైలో పేదకుటుంబాలకు తలా 20 లీటర్ల మినరల్ వాటర్ ఉచితంగా లభిస్తోంది. అమ్మ క్యాంటీన్లు, అమ్మ ఫార్మసీ, అమ్మ ఉప్పు, అమ్మ సిమెంటు.. ఇలా ఎన్నెన్నో రాయితీ ధరలకు లభిస్తున్నాయి. కానీ, దీనివల్ల ప్రభుత్వానికి దండిగా ఖర్చవుతోంది. ఉదాహరణకు ఒక మొబైల్ ఫోన్ ధరను ఎంత తక్కువగా లెక్కవేసినా కనీసం వెయ్యి రూపాయలు ఉంటుంది.

ఈ లెక్కన రాష్ట్రంలోని 1.4 కోట్ల కుటుంబాలకు మొబైల్ ఫోన్లు పంచాలంటే రూ.1,400 కోట్లు ఖర్చవుతుంది. రైతు రుణాలు, విద్యారుణాల మాఫీకి అయ్యే ఖర్చు కూడా వందల కోట్లలో ఉంటుంది. మరోవైపు మద్యనిషేధం వల్ల రాష్ట్రం రూ.22వేల కోట్ల ఆదాయం కోల్పోవాల్సి వస్తుంది. ఈ ఆదాయ వ్యయ లెక్కలను సామాన్య ఓటరు లెక్కచేయడని వేరే చెప్పాలా? 'విజయ్ మాల్యా వందల కోట్లు ఎగవేస్తే ఏమీ చేయలేని ప్రభుత్వం, వ్యవసాయ రుణాలను ముక్కుపిండి వసూలు చేస్తుందే. ఇదేం అన్యాయం? ' అంటూ బ్యాంకు అధికారులను రైతు మహిళలు నిలదీసిన సంఘటనలు తమిళనాడులోనే జరిగాయి.

ఉచిత వరాల మూలంగా గడచిన అయిదేళ్లలో తమిళనాడు రుణభారం ఇతర రాష్ట్రాలకన్నా జోరుగా పెరిగింది. ఈ రుణభార వృద్ధిరేటు 92శాతమని నిపుణులు లెక్కించారు. ఇతర రాష్ట్రాల వడ్డీ చెల్లింపులు తగ్గుముఖం పడితే తమిళనాడులో అవి పెరుగుతున్నాయి. 2015-16లో తమిళనాడు మొత్తం రుణభారం రూ.1.95లక్షల కోట్లయితే, ఈ ఆర్థిక సంవత్సర ద్రవ్యలోటు రూ.36వేల కోట్లని అంచనా. చెన్నైని ముంచెత్తిన వరద బీభత్సం, మిగతా ప్రాంతాల్లో అనావృష్టి, విద్యుత్తు కొరతలు, అంతర్జాతీయ మాంద్యం వల్ల తగ్గిన ఎగుమతులు, పెట్టుబడులు.. ఇలా అన్ని సమస్యలు కలగలిసి రాష్ట్ర ఆదాయానికి గండికొట్టాయి. మరోవైపు గడచిన తొమ్మిదేళ్లలో కేవలం మూడు కానుకల (రంగుల టీవీ సెట్లు, ల్యాప్‌టాప్‌లు, మిక్సీగ్రైండర్లు) పందేరం మీదనే దాదాపు రూ.12వేల కోట్లు ఖర్చయ్యాయి. ఈ డబ్బుతో 25వేల పాఠశాలలుగానీ, 11వేల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలనుగానీ నిర్మించవచ్చు. చేసిన అప్పును ఉచిత కానుకల మీద వెచ్చించటం కన్నా పరిశ్రమలు, రహదారులు, విద్యుత్కేంద్రాల నిర్మాణం కోసం ఖర్చు చేస్తే ప్రజలకు ఉపాధి వ్యాపార అవకాశాలు పెరిగి స్థిరాదాయాలు లభిస్తాయి. తద్వారా వారి జీవన ప్రమాణాలు, జీవన నాణ్యత మెరుగవుతాయి. ఈ దీర్ఘకాలిక ప్రయోజనాలను విస్మరిస్తున్న రాజకీయ పార్టీలు, ఎన్నికల్లో గెలవడం కోసం ఇస్తున్న ఉచిత కానుకల వల్ల పౌరులకు తాత్కాలిక లబ్ధి మాత్రమే చేకూరుతుంది. ప్రజాధనాన్ని అనుత్పాదక కార్యక్రమాల మీద వెచ్చించడానికి స్వస్తి చెప్పాలని, ఎన్నికల్లో గెలిచిన పార్టీ తన వాగ్దానాలను నెరవేర్చడానికి సొంత నిధులనే వెచ్చించాలని ఒక వాదం ఉంది. కానీ, ఈ మేరకు దాఖలైన ఓ ప్రజాహిత వ్యాజ్యాన్ని మద్రాసు హైకోర్టు ఫిబ్రవరిలో కొట్టివేసింది. ఎన్నికల ప్రణాళికల్లో వాగ్దానాల మీద సుప్రీంకోర్టు 2013లోనే తీర్పు చెప్పిందని గుర్తుచేసింది. ఆ కేసులో సుప్రీంకోర్టు, ఉచిత కానుకలు స్వేచ్ఛగా, న్యాయంగా జరగాల్సిన ప్రక్రియను చాలావరకు గాడితప్పిస్తాయని అంగీకరించింది. కానీ, ఎన్నికల ప్రణాళికల్లో అలాంటి కానుకలను ప్రకటించటం ప్రజాప్రాతినిధ్య చట్టం (1951)లోని 123వ సెక్షన్ ప్రకారం అవినీతి కిందకు రాదని కోర్టు తేల్చింది. రంగుల టీవీలు, మిక్సీలు, వైఫై వంటి వస్తుసేవలను ప్రజలకు ఉచితంగా పంచడాన్ని ప్రస్తుత చట్టాలేవీ 'ప్రజాప్రయోజనాలకు' విరుద్ధంగా పరిగణించటం లేదని స్పష్టంచేసింది.

ప్రస్తుతం ఎన్నికల ప్రణాళికల రూపకల్పనకు విధివిధానాలను నిర్దేశించే చట్టమేదీ లేనందువల్ల సముచిత మార్గదర్శక సూత్రాలను రూపొందించాల్సిందిగా ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఎన్నికల ప్రణాళికలను రూపొందించటం రాజకీయ పార్టీల హక్కు అందులో జోక్యం చేసుకోకూడదని ఎన్నికల సంఘం ఒప్పుకుంటూనే, 'రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు మార్గదర్శకత్వం కోసం ఆదర్శ ప్రవర్తన

***సుప్రీంకోర్టు 2013లోనే తీర్పు చెప్పిందని గుర్తుచేసింది. ఆ కేసులో సుప్రీంకోర్టు, ఉచిత కానుకలు స్వేచ్ఛగా, న్యాయంగా జరగాల్సిన ప్రక్రియను చాలావరకు గాడితప్పిస్తాయని అంగీకరించింది. కానీ, ఎన్నికల ప్రణాళికల్లో అలాంటి కానుకలను ప్రకటించటం ప్రజాప్రాతినిధ్య చట్టం (1951)లోని 123వ సెక్షన్ ప్రకారం అవినీతి కిందకు రాదని కోర్టు తేల్చింది.***

నియమావళి'ని రూపొందించింది. అందులోని సూత్రాలు ఇలా ఉన్నాయి– ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అవినీతి కార్యకలాపంగా పరిగణించలేం. కానీ, ఏ రకమైన ఉచిత కానుకలైనా ప్రజలందరినీ ప్రభావితం చేస్తాయి. పార్టీలు ఇచ్చే కొన్ని హామీలు స్వేచ్ఛాయుత, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు అవరోధంగా నిలుస్తాయి. అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సమానస్థాయిలో పోటీ చేసే వాతావరణం నెలకొనకుండా అడ్డుతగులుతాయి' అని స్పష్టీకరించింది. దీన్ని నివారించడానికి సంఘం కొన్ని జాగ్రత్తలు సూచించింది. ఎన్నికల ప్రణాళిక రాజ్యాంగ సూత్రాలకు, ఆదర్శ ప్రవర్తన నియమావళికి భంగకరంగా ఉండరాదు. పౌరుల కోసం సంక్షేమ చర్యలు చేపట్టే అధికారాన్ని రాజ్యాంగ ఆదేశిక సూత్రాలు ప్రభుత్వానికి ఇస్తున్నాయి. కాబట్టి ఎన్నికల ప్రణాళికలో అలాంటి చర్యలకు హామీ ఇవ్వడం తప్పు కాదు. కానీ, అవి ఓటర్లను ప్రలోభపెట్టేలా, ఎన్నికల ప్రక్రియను కలుషితం చేసేలా ఉండకూడదు. సంక్షేమ కార్యక్రమాల అమలుకు నిధులు ఎలా సమకూర్చుకునేదీ ఎన్నికల ప్రణాళికలో వివరించడం అభిలషణీయం. ఆచరణసాధ్యమయిన హామీలను మాత్రమే ఓటర్లకు ఇవ్వాలి. దీనివల్ల పారదర్శకతతోపాటు పార్టీల వాగ్దానాలకు విశ్వసనీయత ఏర్పడుతుంది. అన్ని పార్టీలు, అభ్యర్థులు సమానస్థాయిలో పోటీచేసే వాతావరణం నెలకొంటుంది.

**విజయం కోసం అడ్డదారులు**

రాజకీయ పార్టీలు ఉచిత వరాలకు డబ్బు ఎక్కడి నుంచి వస్తుందో వివరించటం లేదు. అన్నింటినీ మించి సుస్థిర, సమ్మిళిత అభివృద్ధికి ఈ ఉచిత వరాలు ఎలా దోహదం చేస్తాయో ఎవరికీ అంతుపట్టటం లేదు. నిరంతరం అభివృద్ధి సాధనకు దీర్ఘకాలిక ప్రణాళిక, దార్శనికత అవసరం. స్వాతంత్ర్యానంతరం అన్ని రాజకీయ పార్టీలూ ఇటువంటి ప్రణాళికలను, అజెండాలను ప్రకటించినా– ఆచరణలో అవి విఫలమయ్యాయి. ప్రగతిశీల అజెండాలతో గద్దెనెక్కిన పార్టీల హయాములోనే అవినీతి కట్టలు తెంచుకుని, లక్షల కోట్ల రూపాయల నల్లధనం దూరసీమలకు తరలిపోయింది. ఈ నేపథ్యంలో ఓటర్లు అట్టహాస అజెండాలను నమ్మే పరిస్థితి లేకుండా పోవటంతో ప్రజాదరణ పొందటానికి పార్టీలు ఉచిత వరాల బాట పట్టాయి. మొదట్లో పేదలకు మాత్రమే పరిమితమైన ఉచిత కానుకలు, నేడు మధ్యతరగతికీ అందుతున్నాయి. ఇలా పేద, మధ్యతరగతి ఓటర్లిద్దరినీ ప్రసన్నం చేసుకుంటే విజయం ఖాయమని పదేపదే నిరూపితమవుతోంది. నిరుద్యోగ నిర్మూలన, విద్యా వైద్య సౌకర్యాలు, ఆర్థిక ఆటుపోట్ల నుంచి సామాజిక భద్రత వంటి స్థిర సంక్షేమ పథకాలకు పునాది వేయకుండా, సెల్‌ఫోన్లు, మిక్సీలు, గ్రైండర్లు వంటి తూతూ మంత్రం కానుకలతో సరిపెట్టేసే ధోరణి పెరిగిపోతోంది. ఓటుకు తెరవెనక అందే నోట్లు, మద్యం సీసాలు ఈ ఉచితాలకు అదనం. వీటిని స్వీకరించడం ద్వారా ఓటర్లు రాజకీయ నాయకులు, పార్టీలను నిలదీసే హక్కును కోల్పోతున్నారు.

మరోవైపు సబ్సిడీలు, జీతభత్యాలు, పింఛన్లపై ఖర్చు ఏటికాయేడు పెరిగిపోతూ ఉత్పాదక కార్యక్రమాలకు నిధులు తరిగిపోతున్నాయి. రకరకాల సెస్సులు, సర్‌ఛార్జీల రూపంలో కేంద్రం చేజిక్కించుకుంటున్న నిధుల్లో రాష్ట్రాలకు వాటా పంచటం లేదు. వస్తు సేవల పన్ను (జీఎస్‌టీ) అమలైతే తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్ వంటి పారిశ్రామిక రాష్ట్రాలకు ఎంతో కొంత ఆదాయనష్టం జరగనుంది. ఈ పరిస్థితిలో అంతకంతకూ పెరిగిపోతున్న ఉచిత వరాల బిల్లును రాష్ట్రాలు ఎలా తట్టుకోగలవు? ఓటర్లకు ఉచిత కానుకలు దీర్ఘకాలంలో కీడు చేస్తాయి. ఈ ప్రమాదం గురించి తెలిసి కూడా రాజకీయ పార్టీలు ప్రజలకు వరాలు కురిపించటం సమర్థనీయం కాదు.

**2016 అసెంబ్లీ ఎన్నికల్లో ఏఐఏడీఎంకే ఉచిత వాగ్దానాలు**

- రేషన్ కార్డు దారులకు రూ.500 కూపన్లు
- ప్రతి కుటుంబానికీ వంద యూనిట్ల విద్యుత్తు
- ప్రభుత్వ కేబుల్ టీవీ సేవకు సెట్‌టాప్ బాక్సులు
- పేద కుటుంబాలకు మేకల పంపిణీ
- పేద గర్భిణీ స్త్రీలకు రూ.18వేలు

**డీఎంకే ఉచితాలు**

- పేదలకు స్మార్ట్ ఫోన్లు, 3జీ, 4జీ సేవలు
- విద్యార్థులకు ఉచిత ల్యాప్‌టాప్‌లు
- 16లక్షల విద్యార్థులకు 10 జీబీ డౌన్‌లోడ్
- పేదలకు నెలకు 20కిలోల బియ్యం
- ప్రభుత్వ పాల ధర ఏడు రూపాయలకు తగ్గింపు

(కర్టెసీ: ఈనాడు) ◘

# LOKSATTA 2.0 – ELECTION HOLIDAY



## *Away from battle of ballot, not from people*

A few years ago, farmers in Andhra Pradesh declared a crop holiday. Farming became non-viable not only due to crop-failure or natural calamities, but more tragically, even when there was a bumper crop, farmers were not able to break even, due to market manipulations and non-remunerative prices. City people and people in non-agricultural professions were dismayed over this unfortunate scenario in rural India.

Today, when Loksatta declared an 'Election Holiday', friends and well-wishers are expressing the same sort of anguish and many questions are raised in right earnest about the sagacity of this step. Loksatta believes in letter and spirit that while the Party is above individuals, country's interests are far more important than that of a Party. Hence, in the present circumstances, this decision is inevitable.

When dynastic succession, cronyism and nepotism are ruling the roost in the arena of Indian politics, Loksatta introduced a new political culture focusing on people's involvement and empowerment. The Loksatta Movement which started in 1996-97 ushered in a new political lingo, which is embraced willy-nilly even by the traditional mainstream Parties, albeit for sloganeering purpose if not for real change for betterment.

It may not be out of place to recall how the Loksatta Movement started with a seemingly innocuous step to end measuring malpractices in petrol stations. This simple project saved the nation an estimated three lakh crores of rupees till date on the one hand and on the other, made the consumers more aware of the potential power of participatory democratic action.

From then on, the Loksatta Movement never looked back. Cleansing bogus entries from voter lists, mandatory verification and display of criminal antecedents of electoral candidates (2003), limiting the size of jumbo cabinets (91st Constitutional Amendment), the Right to Information Act (2005), The National Health Mission (2005), The Gram Nyayalaya Act (2009), The MACS Act (97thAmendment),

cancellation of 2-G Spectrum Licenses and auctioning of Natural Resources Act (2013), the Lok Pal Act (2014), the National Judicial Appointments Commission (2014),etc., are some of the important achievements, which owe their birth directly or indirectly to Loksatta Movement's relentless hard work, vision and in-depth study of the problem from all angles and then arriving at the most logical, rational and pragmatic solution. Recently, the Prime Minister mentioned in Parliament that even the Forbes Magazine praised the decision to auction natural resources which resulted in a huge saving of Rs. 3 lakh crore to the exchequer. This is a direct result of Loksatta's fight in the Supreme Court for the cancellation of the 2-G spectrum licenses.

The core philosophy underlying the vision of Loksatta, be it a Movement or a full-fledged political party, is absolutely the same. When it functioned as an NGO, bringing out the desired reforms in the entrenched political parties was well-nigh impossible beyond a certain limit. It was then felt that only a full-fledged political party could attack the rot in the electoral process thriving on money-muscle power, manipulation by freebies and unethical exploitation of primordial passions and insecurities of the people.

To build the Loksatta Movement for Democratic Reforms, Dr. Jayaprakash Narayan took the momentous decision to resign from the prestigious IAS, forsaking even his pension and a plot of land without batting an eyelid. But to take the decision to transform it into a Political Party, he had to mull over the process over 200 sleepless nights. Many well-wishers and sympathizers warned him not to enter the political cesspool. Some others argued that the time was still not ripe. Weighing the pros and cons objectively, it was felt that 15-20% of the population comprising the urban, the middle class and the youth genuinely wished for a change for the better and it would surely get translated into 15-20% of votes for a new political ethos. Dr.JP felt that it would put pressure on the mainstream political parties to change the rules of the games towards more people-centered, participatory democratic polity ushering in the much needed reforms. Many agreed with his view and the Loksatta Party came into being in 2006. It was an uphill task and in spite of the tremendous good will that the Party enjoyed within and without, 90 per cent of the Party workers lacked experience to handle the nitty-gritty of political functioning. Loksatta and it founder Dr. JP had to work against many odds to build a viable organizational framework for the Party without a sizeable cadre at the grass-root level. In spite of the fragile nature of the Party, Dr.JP took the bold decision to introduce internal party elections through secret ballot, he being one of the contestants. Even an ombudsman from outside was appointed to oversee, with a firm view to 'walk the talk' of accountability and transparency. Gradually over the time, Loksatta proved beyond doubt that it was very much feasible for a political party to sustain and flourish on the foundations of honesty and integrity. It may be mentioned here that after the Thehalka Sting Operation, Loksatta's relentless fight and hard work paved the way for tax incentives for transparent political funding. Hence, the Party could collect sufficient funds for its organizational work and maintenance in a transparent manner. But when it came to fighting elections, it became impossible to fight against the brute power of the money, muscle, liquor and freebie-based culture of the mainstream political parties. In the prevailing rotten scenario, Loksatta could not get the expected 15-20% of the vote share.

Loksatta contested elections for the first time in the ZPTC by-election. On an experimental basis, it conducted an open primary ( like the primary filtering process of

candidates for the American presidential elections) in Unguturu of West Godavari District. About 9000 people participated in the primary and elected one from among the Loksatta Party candidates. When Loksatta declared him as their candidate, ironically, the party could not get even half of the votes polled in the open primary! During the same period of time, in places like Pichchatur (Rayalaseema), Prajnapur (Telangana) and even in the Tenali Municipal Ward by-elections, Loksatta could not get more than 50 votes. It stood a poor third with a miniscule vote share, after the first two powerful mainstream parties of the day. Even the victory of Dr.JP in the Kukatpally constituency was more due to some momentary romanticism and admiration for his charismatic persona. The rout of the Party in the municipal elections which followed shortly, acted as a reality check. That's why, Dr. JP never thought that his victory was a game changer. On that very day, he candidly stated that without getting the 15-20% vote share, one could not bring out any change in the State in theforeseeable future. Over a wide spectrum of cities and villages, people do respect and support Loksatta's views and ways. But – and this is a big BUT -, they also express a pious wish that the Party will have a bright future sometime in future and not in the immediate present. Mere good will remained just a good will and nothing more. It never got translated into votes.

A question is posed by many whether that is a valid reason to declare an Election Holiday. Armchair philosophers opine that organizational lacunae should be rectified to get the desired results. Even if Loksatta were to build a wonderfully strong organizational framework, ground reality in the people's arena, where mere survival on a day to day basis was precarious, is not conducive to bring in the much desired change in the political ethos for some time to come.

Political Parties attract different people for different reasons, good, bad and ugly. A political party is nothing but a microcosm of the society at large. Blaming some leaders or lamenting that some undeserved elements got undue advantage does not stand to reason. Party workers do function broadly within the parameters of the Party policies. In the absence of appreciation and recognition for their work at the field level, the results aspired cannot be achieved. And it is not fair to say that while everybody pursues his or her own vested interests and ruin the country, exploiting the gullible voters, Dr. JP and Loksatta alone should rectify the situation. A view is also aired that some people left the Party due to JP's inefficiency. Well, those who left had not added any golden feathers to their haloed caps after leaving the Party. Nor was any benefit accrued to the parties that they joined. It is not out of place to mention here that every member of the Loksatta family, irrespective of the personal idiosyncrasies and diverse backgrounds, shares a common ideal and an ardent wish for a better and more equitable society. For whatever reason they might have left, it is futile and not even fair to point an accusing finger at them.

Many people genuinely feel that irrespective of the results, Loksatta should participate in the elections and over a period of time, there would surely be the much needed change for the better. There is not even an iota of doubt that future belongs to Loksatta brand politics only. In times to come, the Loksatta agenda – a healthy convergence and a pragmatic combination of socialistic ideals with liberal democratic norms, will find more and more votaries. As a matter of fact, because of this core tenet only, Loksatta can work with BJP and the Communists at the same time, without compromising its ideals of equity and egalitarianism. If Loksatta were to concentrate

its time and effort on electoral politics at the cost of the more urgent needs of the nation, it will be tantamount to lopsided prioritization. Compared to an individual party's electoral success, working with focused attention for the well-being of the nation is much more important, especially in the context of optimal utilization of precious limited resources like money and manpower.

So, Loksatta took a strong and well-thought out decision to distance itself from elections and work with all the like-minded people to achieve its cherished goals.

Therefore, the most immediate agenda of Loksatta 2.0 is-

- Decentralization of power and devolution of funds to States and Local Bodies, taking care, at the same time, to keep national unity and integrity and the responsibilities of the Central Government, intact.
- Reforms in Education and Health Sectors on an urgent footing.

From Delhi to Galli, there is no issue concerning the well-being of the people of India that is not addressed in-depth by Loksatta. Working simultaneously on all these aspects, Loksatta has decided to focus its immediate attention on Education, Health and Devolution of power to States and Local Bodies.


At the cost of sounding repetitious, it may be stated that even if Loksatta were to continue to fight in the arena of electoral process, the winds are not favourable. Though there are good people in all the mainstream political parties who want to put a stop to the rotten system of spending crores and crores in elections, they remain isolated and helpless. AAP which came into being inspired by the ethos of Loksatta, is getting into the rut of traditional party mores and mannerisms. Loksatta can never compromise its core values either for personal aggrandizement or for short-term power. Loksatta's definition of 'real politic' is to put in place a system in which every child gets an equal opportunity to develop its potential full well without facing any discrimination because of caste, gender, region, language, poverty and so on. This is the first and foremost goal of Loksatta and that is why the decision to declare an Election Holiday is taken. In the present political scenario, where leaders, losing an election, sit at home and do nothing but blame the people for not voting for them, Loksatta continues to work **politically** for people's well-being without aspiring for power or pelf.

In this country of vast diversity and complexity, it goes to the credit of Loksatta that it could bring fundamental reforms and constitutional amendments without even a single Member of Parliament. More importantly, it played a great role in changing the perception of the common man who views politics and politicians with great disgust and distrust. Its motto – 'antidote to bad politics is good politics and not 'no-politics' is being accepted by more and more people, especially the youth. To some extent at least, it could kindle a hope in many hearts that politics can be a sacred vocation and not necessarily the refuge of the scoundrels. It elevated the standards of public debate quite considerably.

Loksatta seeks the blessings of the people for its decision to declare an Election Holiday and to work with a greater urgency to achieve decentralization and devolution of power, and to reform Health and Education sectors, which will lead to empowerment of the most vulnerable sections of our society. We look forward to the cooperation of all political parties and people's organization in our endeavours.

# నాసిరకంగా వైద్యవిద్య

వైద్యసేవలు ప్రజలకు సక్రమంగా అందకుండా డబ్బు చుట్టూ తిరుగుతున్నా నిపుణులైన వైద్యులకు భారత్ పెట్టింది పేరు. ప్రజలు జేబులో నుంచి రూపాయి ఖర్చు పెట్టకుండానే నాణ్యమైన వైద్యం పొందేలా లోక్‌సత్తా 'అందరికీ ఆరోగ్యం' పథకం రూపొందించటంలో భారత్‌కు వైద్యనిపుణుల బలం కూడా ఒక సానుకూలాంశంగా ఉపయోగపడింది. ప్రపంచంలోనే అత్యుత్తమ డాక్టర్లు ఇక్కడ్నుంచి పుట్టుకొచ్చారు. ఎక్కడా లేనంత ఎక్కువగా వైద్య కళాశాలలు, బోధనాసుపత్రులు (579) కూడా ఇక్కడే ఉన్నాయి. కానీ ఇటీవలి అధ్యయనాలు, నివేదికలు మాత్రం భారత్‌లో వైద్య బోధనా వ్యవస్థలో నాణ్యత, నైతిక విలువలపై తీవ్రమైన సందేహాల్ని వ్యక్తం చేస్తున్నాయి. సగానికి పైగా వైద్య కళాశాలలు, బోధనాసుపత్రుల నుంచి దశాబ్దకాలంగా (2005–2014) ఒక్కటంటే ఒక్క పరిశోధనాపత్రం కూడా వెలుగు చూడలేని తాజాగా బయటపడింది. ప్రచురితమైన మొత్తం పరిశోధనా పత్రాలలో సగం వరకు కేవలం 25 సంస్థల నుంచే వెలువడినట్టు తేలింది. నిజానికి పరిశోధనా పత్రాలను వెలువరించడమనేది ఆయా సంస్థల్లో, విద్యాప్రమాణాలు, రోగులకు అందిస్తున్న సేవలకు ప్రత్యక్ష నిదర్శనం కాకపోవచ్చు. కానీ దేశంలో పలు ప్రయివేటు కళాశాలలకు వైద్య విద్య కేవలం వ్యాపారమేనని చాలాకాలంగా వ్యక్తమవుతున్న అనుమానాలకు ఇది బలం చేకూరుస్తోందని ఢిల్లీకి చెందిన జీర్ణకోశ శస్త్రచికిత్స నిపుణుడు సమిరన్ నందీ అభిప్రాయపడ్డారు. 2010 నుంచి కనీసం 69 వైద్య కళాశాలలు, బోధనాసుపత్రులు ప్రవేశపరీక్షల్లో అక్రమాలకు పాల్పడటం లేదా విద్యార్థుల ప్రవేశం కోసం లంచం తీసుకోవటం వంటి పలు ఉల్లంఘనల ఆరోపణలు ఎదుర్కొంటున్నట్టు నాలుగు నెలలపాటు రాయిటర్స్ జరిపిన దర్యాప్తుల్లో బయటపడింది. ప్రభుత్వ రికార్డులు, న్యాయస్థానాల్లో అఫిడవిట్ల ప్రకారం, ప్రతి ఆరు వైద్యకళాశాలల్లో ఒకటి మోసానికి పాల్పడినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నాయి. చికిత్సతో నయమయ్యే నీళ్ల విరేచనాలు, క్షయ, న్యుమోనియా వంటి జబ్బులతోనే ఎంతోమంది చనిపోతున్న భారత్‌లో వైద్యకళాశాల్లో అవినీతి తీవ్రంగా పరిగణించాల్సిన అంశమేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. భారత వైద్యసంఘం అంచనా ప్రకారం.. దేశంలో వైద్యవృత్తిని కొనసాగిస్తున్న డాక్టర్లలో సగం మంది లాంఛన శిక్షణ పొందనివారే. అర్హులమని చెప్పుకుంటున్నవారిలో చాలామంది నిజానికి అర్హత లేనివారే. వైద్య బోధనలో అవినీతి ఎంతగా వేళ్లానుకుందో చెప్పటానికి 2011లో బల్వంత్ అరోరా అనే వ్యక్తిపై నమోదైన కేసే తాజా ఉదాహరణ. ఆయన తన ఇంటి నుంచే ఒక్కోదానికి రూ.6700 చొప్పున 50వేలకు పైగా నకిలీ మెడికల్ డిగ్రీలను




ఇచ్చినట్టు అంగీకరించటం విస్మయకరం. ఆ డిగ్రీలను పొందినవారికి ఎంతోకొంత వైద్య అనుభవం ఉందని, మరింతమంది డాక్టర్ల అవసరమున్న దేశానికి ఈరకంగా సేవ చేస్తున్నానని ఆయన చెప్పుకోవటం విచిత్రం. ఇలాంటి నేరాలకు పాల్పడినందుకు బల్వంత్ 2010లోనే నాలుగు నెలలపాటు జైలు శిక్ష అనుభవించాడు కూడా. భారత్‌లో ప్రయివేటు వైద్యకళాశాలలు ఇబ్బడిముబ్బడిగా విస్తరించాయి. 1980లో 100 ప్రభుత్వ కళాశాలలు, 11 ప్రయివేటు కళాశాలలు ఉండేవి. ఇప్పుడు ప్రభుత్వ కళాశాలల సంఖ్య 215కు చేరుకోగా, ప్రయివేటు సంఖ్య 183కు ఎగబాకింది. ప్రయివేటు కళాశాలల్లో చాలావాటిని ఎలాంటి వైద్యఅనుభవం లేని వ్యాపారవేత్తలే నిర్వహిస్తున్నారు. మెరిట్ ఆధారంగా ప్రముఖ సంస్థల్లో చేరుతున్న కొద్దిమందిని మినహాయిస్తే.. చాలామంది విద్యార్థులు క్యాపిటేషన్ రుసుము చెల్లించి ప్రవేశాలు పొందటమో లేదంటే మెడికల్ డిగ్రీ కలను వదులుకోవటమో జరుగుతోందని జీతా డిసిల్వా బ్రిటీష్ మెడికల్ జర్నల్‌లో రాశారు. దేశంలోని ఉత్తమమైన ప్రభుత్వ కళాశాలలు ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాల కన్నా చాలా తక్కువ ఫీజులనే వసూలు చేస్తున్నాయి. ఇవి ఎక్కువమంది రోగులకు సేవ చేయటమేకాకుండా, పెద్దసంఖ్యలో పరిశోధనా పత్రాలను వెలువరిస్తున్నాయి. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ ఢిల్లీలోని ఎయిమ్స్. సమిరన్ నందీ, ఆయన బృందం పర్యవేక్షణలో ఎయిమ్స్ గత పదేళ్లలో 11,300 పరిశోధనా పత్రాలను ప్రచురించింది. ఇదేసమయంలో మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్ నుంచి వెలువడిన పత్రాల సంఖ్యలో ఎయిమ్స్ ప్రచురించిన పత్రాలు పావువంతు కావటం విశేషం.

# ఆప్ అడ్వర్టయిజ్‌మెంట్ల ఖర్చు రోజుకు రూ.16లక్షలు

ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) సర్కారు ప్రింట్ మీడియాలో అడ్వర్టయిజ్‌మెంట్ల కోసం చేస్తున్న ఖర్చు రోజుకు రూ.16లక్షలు. గడచిన 91రోజుల్లో టీవీ ప్రకటనలు కాకుండా కేవలం పత్రికలకు ఇచ్చే ప్రకటనల కోసం రూ. 14.45 కోట్ల రూపాయల్ని ఖర్చు చేసింది. ఈ విషయం సమాచార హక్కు దరఖాస్తుకు వచ్చిన సమాధానంలో తేలింది. ఢిల్లీ ప్రభుత్వం యాడ్‌లు ఇచ్చిన పబ్లికేషన్ల జాబితాలో ఢిల్లీ వెలుపల పలు ప్రాంతీయ భాషా పత్రికలు కూడా ఉన్నాయి. ప్రభుత్వ విధానాలపై ప్రజలలో అవగాహన పెంచటమే అడ్వర్టయిజ్‌మెంట్ల ఉద్దేశమని ఆప్ సర్కారు చెబుతోంది. జనవరి, ఏప్రిల్ నెలల్లో రెండు దఫాలుగా అమలుచేసిన సరి-బేసి స్కీమ్‌పై ప్రచారానికి రూ.5కోట్లు ఖర్చు చేశారు. అధికారంలో ఉన్న తొలి ఏడాది మొత్తంగా రూ. 80కోట్లు ప్రచారానికి ఖర్చు చేశారు. గత ఏడాది అడ్వర్టయిజ్‌మెంట్ల కోసం రూ.500కోట్లు ఖర్చు చేయటంపై పలు విమర్శలు వెల్లువెత్తాయి. ఢిల్లీ వెలుపల అడ్వర్టయిజ్‌మెంట్లు ఇవ్వటం వల్ల ఢిల్లీలో పన్ను చెల్లింపుదారులకు వచ్చే లాభం ఏమిటని, పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇవ్వడానికి కూడా డబ్బులు లేవంటూనే సొంత ప్రచారం కోసం ఇంత పెద్దమొత్తంలో ఖర్చు ఎలా ఖర్చు చేస్తున్నారని విపక్ష నేతలు ప్రశ్నిస్తున్నారు. ఇది ఆప్ సర్కారు రాజకీయ అవినీతి కిందకే వస్తుందని విమర్శలు గుప్పిస్తున్నారు.







# కర్ణాటకలో వందల కోట్ల తాగునీటి కుంభకోణాన్ని బైటపెట్టిన లోక్‌సత్తా

కర్ణాటకలో రక్షిత తాగునీటి కోసం ప్రారంభించిన ఆర్.వో (రివర్స్ ఆస్మోసిస్) నీటి శుద్ధి ప్లాంట్లలో వందల కోట్ల దోపిడీ జరిగిందని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర విభాగం ఆరోపించింది. ఒక్కో ప్లాంటు నిర్మాణానికి కనీసం ఐదు రెట్లు ఎక్కువ ఖర్చును లెక్కల్లో చూపారని తెలిపింది. ఈ ప్లాంట్లకు 2011-12లో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా



గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖా మంత్రిగా ఉన్న జగదీష్ షెట్టర్ హయాంలో తొలి టెండర్‌ను వేశారని, అప్పుడు మొదలైన అవకతవకలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రిగా ఉన్న సిద్ధరామయ్య జమానాలో కూడా యధేచ్ఛగా కొనసాగుతున్నాయని పార్టీ నేతలు అన్నారు. లోక్‌సత్తా పార్టీ కోలార్ విభాగం అధ్యక్షుడు మురళి సి.జి, కార్యదర్శి రవికిరణ్ కాంబ్లే ఆధ్వర్యంలో బృందం ఆర్.వో ప్లాంట్లను సందర్శించి అవినీతిని నిర్ధారించింది. ప్లాంట్ల టెండర్లు, నిర్మాణంపై ఉన్నతస్థాయి దర్యాప్తు చేయాలని, ఈ ప్లాంట్ల నిర్మాణం చేసిన కాంట్రాక్టర్ల వివరాలను బహిరంగపరచాలని, ప్రస్తుత గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ మంత్రి హెచ్.కె పాటిల్ పదవిలో కొనసాగుతుండగా నిష్పాక్షిక విచారణ సాధ్యం కాదు కాబట్టి ఆయన వైదొలగాలని లోక్‌సత్తా నేతలు డిమాండ్ చేశారు. ప్రజల తాగునీటి అవసరాలకు ఇబ్బంది లేకుండా వేగంగా దర్యాప్తును పూర్తి చేసి చర్యలు తీసుకోవాలని పార్టీ నేతలు అన్నారు.

# విభజన సాకు ఇంకెన్నాళ్లు?

- కూసంపూడి శ్రీనివాస్,
ఏపీ అధికార ప్రతినిధి, లోక్‌సత్తా పార్టీ

చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మొత్తం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నానని రోజూ ప్రకటనలు గుప్పిస్తూనే ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై తనకు ఖచ్చితమైన విజన్ ఉందని, 2029నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దుతామని అంటున్నారు. ఏడు ప్రాధాన్యతా రంగాలను గుర్తించామని, మౌలిక వసతుల కల్పనతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆయన ముఖ్యమంత్రి అయిన తరువాత జరిగిన మొదటి కలెక్టర్ల సమావేశంలో పేర్కొన్నారు. వాటిలో మౌలిక సదుపాయాలు, సేవారంగం, పట్టణాలు, నైపుణ్య అభివృద్ధి, ఉపాధి కల్పన, ప్రాథమిక రంగం, సామాజిక రంగం లాంటివి ఉన్నాయని ప్రకటించారు. చంద్రబాబు తెస్తానంటున్న ఈ విధమైన అభివృద్ధి కార్యక్రమాల వలన ప్రజలకు ఏం ప్రయోజనం జరుగుతుందో చెప్పలేంగానీ, భవిష్యత్తులో భారీ వనరుల విధ్వంసం జరుగుతుందని, ఆర్థిక అంతరాలు పెరుగుతాయని ఆలోచనాపరులు హెచ్చరిస్తున్నారు.

ఎన్నికల సమయంలో రాజకీయ సమీకరణాలు చూసి అనుభవం కలిగిన చంద్రబాబుని గెలిపిస్తేనే కేంద్రం నుంచి నిధులు రాబట్టగలరు అని జనం భ్రమపడి ఆయనకు అధికారం అప్పచెప్పారు. పది సంవత్సరాల ప్రతిపక్ష స్థానం తరువాత అధికారం చేపట్టిన చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేపట్టిన రోజునే రుణమాఫీ, వృద్ధాప్య వికలాంగ పింఛన్లు పెంపు, ఎన్టీఆర్ సుజల స్రవంతి పేరుతో రూ.2కే 20 లీటర్ల మినరల్ వాటర్, బెల్టు షాపుల రద్దు, పదవీ విరమణ వయసు రెండేళ్ల పెంపు అంటూ ఆర్భాటంగా ఐదు హామీలపై సంతకం చేశారు. వీటిలో పదవీ విరమణ వయసు పెంపు మినహా మిగతా అన్ని హామీల్ని నెరవేర్చడంలో ఆయన విఫలమయ్యారు. ముఖ్యంగా బెల్టుషాపులు రద్దు చేస్తామన్న చంద్రబాబు నేడు రాష్ట్రాన్ని మద్యం అమ్మకాలపై వచ్చిన ఆదాయంతోటే నడపటం విడ్డూరం. ప్రజలతో ఇంకా ఎక్కువగా మద్యం తాగించి ఆదాయం ఎలా పెంచుకోవాలో అనే దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక రుణమాఫీ విషయంలో చంద్రబాబు గారు చేసిన అంకెల గారడీ అంతా ఇంతా కాదు. ఎన్నికలలో వ్యవసాయ రుణాలన్నీ మాఫీ చేస్తానన్న చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే కమిటీల పేరుతో కాలయాపన చేసి రైతుల నోట్లో మట్టికొట్టారు. ఒకపక్క ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని స్థితిలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం, మరోపక్క ప్రపంచస్థాయి నగరం నిర్మిస్తామని చెప్పడం అందరినీ అయోమయానికి గురిచేస్తోంది. అమరావతి లాంటి అద్భుత రాజధాని నిర్మాణానికి కారణభూతులైన రైతులకు అభివృద్ధి చేసిన భూములు ఇస్తామని ఇప్పటివరకూ చెబుతున్న ఏపీ ప్రభుత్వం మాస్టర్ ప్లాన్‌లో కనీసం దీని కోసం ఒక్క ఎకరా భూమి కేటాయించకపోవడం భూములిచ్చిన రైతుల్లో ఆందోళన కలుగజేస్తోంది. రైతులకు భూములు ఎక్కడివ్వాలనేది తరువాత నిర్ణయిస్తామని ముఖ్యమంత్రి చెబుతున్నా, మాస్టర్ ప్లాన్‌లో అన్ని అవసరాలకు భూమిని కేటాయించిన తరువాత తమకు ఎక్కడ నుంచి తీసుకువచ్చి ఇస్తారన్న ప్రశ్న రైతాంగం నుంచి వస్తుంది. పైగా రైతుల భూమిని 99 ఏళ్ల ప్రయివేటు సంస్థలకు లీజుకు ఇచ్చే ఉత్తర్వులు విడుదల చేయడంతో ఇదంతా ఒక రియల్ ఎస్టేట్ తతంగంలా మారిపోయిందన్న విమర్శలు నిజమైనాయి. పారిశ్రామిక మిషన్ స్థాపించి పరిశ్రమలకు 10లక్షల ఎకరాల భూమిని ఇస్తామని ప్రకటించినా ఫలితం మాత్రం కనిపించటం లేదు. ఎన్నికల సమయంలో బాబు వస్తే జాబు వస్తుంది అనే నినాదం విపరీతంగా ప్రచారం చేశారు. నిజానికి బాబు వస్తే జాబు వచ్చేది దేవుడెరుగు, ఉన్న జాబు ఊడిపోయే పరిస్థితులు నేడు రాష్ట్రంలో నెలకొని ఉన్నాయి. కనీసం నిరుద్యోగ భృతి ఇస్తామన్న ఎన్నికల హామీ నిలబెట్టుకోండి అంటూ నిరుద్యోగులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు, నిరాహార దీక్షలు చేయాల్సిన పరిస్థితి. అంగన్‌వాడీలు, డ్వాక్రా మహిళలు కూడా రోడ్లెక్కాల్సిన దుస్థితి నెలకొని ఉంది. ఇదంతా ఒక ఎత్తయితే, రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం భరిస్తానన్న మొదటి సంవత్సరం లోటు బడ్జెట్ విషయంలోనూ, రాజధాని నిర్మాణానికి నిధులు సమకూరుస్తామన్న హామీ విషయంలోనూ, పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి నిధులు విడుదల చేయటంలో కేంద్రం చేస్తున్న తాత్సారం విషయంలోనూ, రైల్వే జోన్, విద్యాసంస్థలు తదితర విషయాల్లోనూ, పార్లమెంట్‌లో హామీ ఇచ్చిన ప్రత్యేక హోదా విషయంలోనూ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన చంద్రబాబు మిత్రధర్మం అంటూ మెతక వైఖరి కనబరచడమే దారుణమైన విషయం. ఇలా అన్ని రంగాల్లోనూ వైఫల్యాలు కనిపిస్తున్నా, విచిత్రంగా చంద్రబాబు ఈ వైఫల్యాలన్నింటికీ ఇంకా విభజనే కారణమంటూ బుక్‌లెట్లు, కరపత్రాలతో ప్రచారం చేసుకోవడమే విడ్డూరం.

*(ఆంధ్రజ్యోతి సౌజన్యంతో)*

# ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందే









ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విశాఖపట్నానికి రైల్వే జోన్ ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తూ లోక్‌సత్తా పార్టీ రాష్ట్రంలోని పలుచోట్ల ఆందోళనలను నిర్వహించింది. విడిపోతే రాష్ట్రానికి ఏం కావాలో లోక్‌సత్తా వ్యవస్థాపకుడు జేపీ తప్ప ఆనాడు సభలో ఎవరూ నిర్దిష్టంగా మాట్లాడలేదని, జేపీ ప్రత్యేక హోదాను ప్రతిపాదించినప్పుడు ఆమోదం తెలిపి ఎన్నికల్లో ఉపయోగించుకున్నవారు ఇప్పుడు ఏరు దాటాక తెప్ప తగలేసినట్టు వ్యవహరిస్తున్నారని పార్టీ నేతలు ధ్వజమెత్తారు. ప్రత్యేక హోదాను ఇవ్వటంలో కేంద్రంలోని బీజేపీ, సాధించటంలో చంద్రబాబు ప్రభుత్వం విఫలమయ్యాయన్నారు. విద్య, ఉపాధి అవకాశాలను పెంచే ప్రత్యేక హోదాను సాధించేంత వరకూ పోరాటం కొనసాగిస్తామన్నారు.

## విశాఖకు రైల్వే జోన్, విజయనగరం జిల్లాకి ప్రభుత్వ వైద్యకళాశాల కావాలి






విజయనగరం జిల్లాకి ప్రభుత్వ వైద్యకళాశాలని మంజూరు చేయాలన్న దీర్ఘకాల డిమాండ్‌లో భాగంగా లోక్‌సత్తా పార్టీ ఏపీ ప్రధాన కార్యదర్శి పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆటోస్టాండ్ వద్ద ప్రతి ఆటోకూ స్టిక్కర్‌ను అంటించి విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టారు. అంతకుముందు ప్రత్యేక రైల్వే జోన్ కోసం విశాఖపట్నంలో నిర్వహించిన నిరసన దీక్షా కార్యక్రమంలో కూడా బాబ్జీ పాల్గొన్నారు.

ಲೋಕ್‌ಸತ್ತಾ ಪಕ್ಷ

Loksatta Party Karnataka

# Shame on CM Siddaramaiah for proposing tainted BDA commissioner T Sham Bhatt for KPSC chairman post

Loksatta Party objects such move by the Karnataka government since BDA under Sham Bhatt was rife with corruption. Just last month a complaint was filed in ACB against Siddaramaiah and the BDA chairman Sham Bhatt. Appointing such corrupt person to such an important position at KPSC will kill the institution!

## Siddaramaiah picks Sham Bhatt for KPSC chairman post

Bengaluru: May 19, 2016, DHNS



**Chief Minister Siddaramaiah is for appointing IAS officer and BDA Commissioner T Sham Bhatt as the chairman of Karnataka Public Service Commission.**

Sources in the chief minister's office said a direction will soon be issued to the Department of Personnel and Administrative Reforms (DPAR) to initiate the process for the appointment. A note to this effect is said to have been prepared by the chief minister. Now, the DPAR has to recommend to Governor Vajubhai Vala to appoint Bhatt to the KPSC. The final call has to be taken by the governor.

Sources said Bhatt has to seek voluntary retirement from service in case the chief minister pursues with his decision. He is due for retirement in December this year. Once the government approves his request for voluntary retirement, the Union Department of Personnel and Training should ratify it. Only then the DPAR will be able to recommend Bhatt's name to the governor. The chairman's post is of six-year tenure or till the incumbent turns 65 years, whichever is earlier.

The KPSC chairman's post is vacant since 2013. The chief minister had in December 2014 recommended Congress leader V R Sudarshan's name to the governor for the post. But the governor rejected it following charges ... on the government land in Kolar. He was ... submitting a false affidavit.

Bhatt has been the BDA commissioner close ... controversy over deletion of hundreds of acres ... the vexed Arkavathy layout.

KPSC scam, which was exposed by Loksatta, revealed how big money exchanged hands for passing the exam. Now imagine such an important organisation through which most of the appointments for civic services under Karnataka government are done in the hands of a corrupt official like T Sham Bhatt! If he takes charge of the KPSC, Bhatt will further dilute KPSC leading to even more corrupt officials serving the state.

Complaint against BDA officials points to a Rs 15.76 cr land scam in Bengaluru

dna

Another scam involving T Sham Bhatt-led BDA that emerged in March

Bhatt has been the BDA commissioner close for four years. He was in the thick of controversy over deletion of hundreds of acres of prime BDA lands meant the formation of the vexed Arkavathy layout.

Posting Date 07-06-2016
RNI.Reg. No. APTEL/2010/32219 Postal Reg. No. HD/1126/2016-18 Published on June 1st, 2016

**"Raghuram Rajan has credibility & impeccable credentials. There can be legitimate difference of views on interest rates. Mr.Swamy& others who disagree with RBI 's monetary policy should argue on merits, not impute motives & mala fide to Rajan"**



Dr.Jayaprakash Narayan,
Founder, LOKSATTA



| Book-Post<br>PRINTED MATTER | To |
| --- | --- |
| If not delivered please return to:<br><br>Lok Satta Times<br>Tulips Apartment,<br>6-3-655, Flat.No. 407,<br>Behind Civil Supplies Office,<br>Somajiguda<br>Hyderabad- 500082 | |

Edited, Printed & Published at Hyderabad by Dr. Jayaprakash Narayan, Flat No. B. 504, Pasha Court, Somajiguda, Hyderabad - 500 082, Printed at Kala Jyothi Process Pvt., Ltd., 1-1-60/5, RTC"X" Roads, Hyderabad